




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 29 జనవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 297 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


### ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వర్సెస్ మేయర్ సునీల్ రావు



# ప్రకృతి వనంగా తెలంగాణ

**ఎకో టూరిజం ప్రోత్సాహానికి ప్రత్యేక పాలసీ**
**టెంపుల్, హెల్త్ టూరిజంతో మరింత గుర్తింపు**
**మరిన్ని పెట్టుబడులు, మరింత ఆదాయం: రేవంత్**
**ఎక్స్‌పీరియం ఎకో ఫ్రెండ్లీ పార్కు ప్రారంభం**
**ఈ పార్క్ హైదరాబాద్‌కు తలమానికం: చిరంజీవి**
**తన సంపాదన అంతంతమాత్రమేనంటూ...**
**మొక్కల కొనుగోలుపై మాట్లాడుతూ ఛలోక్తి**




**హైదరాబాద్, జనవరి 28(అక్షరం న్యూస్):**
బీఆర్ఎస్ నేత కేటీఆర్ పిచ్చోడు.. తిక్కలోడని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అసలు ఆయనకు శ్వేతపత్రం అంటే అర్థం తెలుసా? అని ప్రశ్నించారు. ఒప్పందాలు రహస్యంగా చేసుకుంటే, అప్రకటిత సమాచారం ఏమైనా ఉంటే శ్వేతపత్రం విడుదల చేయాలని అడుగుతారని గుర్తు చేశారు. దావోస్‌లో తాము చేసుకున్న ఒప్పందాల వివరాలన్నీ ఇప్పటికే ప్రకటించామని, వాటిపై ఏమైనా అనుమానాలు ఉంటే నిజ నిర్ధారణ కమిటీ వేసుకుని, మీడియాను కూడా తీసుకొని వెళ్లి ఆయా కంపెనీలతో మాట్లాడాలని కేటీఆర్‌కు సూచించారు. ఏదో పదం బాగుంది కదా అని పదే పదే శ్వేతపత్రం అంటున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ గుర్తింపు సమస్యతో (అటెన్షన్ సీకింగ్ డిజార్డర్) బాధ పడుతున్నారని వ్యాఖ్యానించారు. సింగపూర్, దావోస్ పర్యటనల అనంతరం ఇటీవలే నగరానికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన మంత్రివర్గ సహచరులు శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి సీతక్క, టీఎస్ఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానం, నిర్దిష్టమైన ప్రణాళిక కలిగి ఉన్న కారణంగానే ప్రపంచ అగ్రశ్రేణి



## ఏకో ఫ్రండ్లీ పార్కు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, మెగాస్టార్ చిరంజీవి



**హైదరాబాద్, జనవరి 28(అక్షరం న్యూస్):**
రంగారెడ్డి జిల్లా: శంకర్ పల్లి మండలం ప్రొద్దుటూరులో ప్రపంచంలోనే అతిపెద్ద ఏకో ఫ్రండ్లీ పార్కు ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి మంగళవారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పలువురు నేతలు, ముఖ్య అధికారులు పాల్గొన్నారు. ప్రకృతి ప్రేమికుల కోసం నగర శివార్లలో నిర్మించిన అతిపెద్ద ఎకో ఫ్రెండ్లీ 'ఎక్స్ పీరియం' పార్క్‌ను ప్రారంభించారు. అంతర్జాతీయ స్థాయిలో రామ్‌దేవ్‌రావు 150 ఎకరాలలో ఏర్పాటు చేసిన పార్కులో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 25 వేల జాతులకు సంబంధించిన మొక్కలు ఉన్నాయి. అర్జెంటీనా, ఉరుగ్వే, మెక్సికో, సౌత్ అమెరికా, స్పెయిన్, ఇటలీ, న్యూగినియా, ఆస్ట్రేలియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా, మలేషియా తదితర దేశాల నుంచి అరుదైన మొక్కలు, చెట్లు, రకరకాల స్టోన్స్, అందమైన శిలలు సేకరించి గార్డెన్‌ను ఏర్పాటు చేశారు.



# హైడ్రాకు ఫిర్యాదులు..

## మాజీ ఎమ్మెల్యే ఫెన్సింగ్ నేలమట్టం..

**సంగారెడ్డి, జనవరి 28 (అక్షరం న్యూస్)**
హైడ్రా మరోసారి పంజా విసిరింది. అమీన్ పూర్‌లో హైడ్రా బుల్డోజర్లు రంగంలోకి దిగి అక్రమ నిర్మాణాలను కూల్చివేశాయి. ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం ఏర్పాటైన హైడ్రా అక్రమ నిర్మాణాలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందిన వెంటనే హైడ్రా స్పందిస్తూ... వాటిని కూల్చివేసే పనిలో పడుతోంది. ఆక్రమణదారుల వెన్నులో వణుకుపుట్టేలా చేస్తోంది హైడ్రా. తాజాగా అమీన్ పూర్‌లో మరోసారి కూల్చివేతలు చేపట్టింది హైడ్రా. అమీన్ పూర్ పద్మావతి లేఅవుట్‌లో అక్రమంగా వేసిన ఫెన్సింగ్‌ను



## సినీ ఇండస్ట్రీకి ప్రభుత్వం

# అండగా ఉంటుంది

## సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 28(అక్షరం న్యూస్):**
తెలుగు సినీ ఇండస్ట్రీకి తమ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ అన్నారు. సోమవారం డబ్బింగ్ థియేటర్ నిర్వాహకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సినీ కళాకారులు, కార్మికుల శ్రేయస్సుకు నిరంతరం కృషి చేస్తున్నామని, వారికి ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన వద్దకు వచ్చి పరిష్కరించుకోవచ్చున్నారుదేశంలోనే తెలుగు సినీ పరిశ్రమకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని,



### స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం

# రిజర్వేషన్ ఇవ్వాలి

## - ఎంపీ ఆర్.కృష్ణయ్య



**హైదరాబాద్, జనవరి 28(అక్షరం న్యూస్):**
స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ 42 శాతం పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని, లేకపోతే రాష్ట్రం రణరంగంగా మారుతుందని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ హెచ్చరించారు. బీసీ వ్యతిరేక చర్యలను ఇప్పటికైనా మానుకోవాలని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పెంపుపై సీఎం రేవంత్‌రెడ స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన

### తెలంగాణ రాష్ట్రాన్ని వన్ ట్రిలియన్ ఎకానమీగా

# తీర్చిదిద్దడమే లక్ష్యం

## దావోస్ పర్యటనపై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్, జనవరి 28(అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రాన్ని వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. ఇది మా ప్రభుత్వం సాధించిన కీలక విజయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు రాకుండా కొందరు కుట్రలు చేశారని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధిపై దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. దావోస్ పర్యటనతో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులను పెట్టేలా మన రాష్ట్రం ఆకర్షించగలిగిందని చెప్పుకొచ్చారు. ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. రాజకీయంగా



### బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఆ విషయం

# తెలియదు..

## జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



**హైదరాబాద్, జనవరి 28(అక్షరం న్యూస్):**
మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం పెట్టేందుకు ప్రతిపక్షాలకు హక్కు ఉందని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. అవిశ్వాసానికి స్వాగతిస్తున్నానని చెప్పారు. అవిశ్వాసానికి ఎంతమంది కావాలో కూడా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు తెలియదని అన్నారు. ఫిబ్రవరి 11వ తేదీ వరకు తామే మేయర్, డిప్యూటీ మేయర్ అని స్పష్టం చేశారు.

# ప్రకృతి వనంగా తెలంగాణ

కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చాయని ముఖ్యమంత్రి చెప్పారు. తెలంగాణ ప్రభుత్వంపై విశ్వాసం, నమ్మకంతో పెట్టుబడులు పెట్టడం ద్వారా వ్యాపార విస్తరణతో పాటు ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడానికి ముందుకొచ్చిన సంస్థలకు అభినందనలు తెలుపుతున్నానన్నారు.

చాలా ప్రత్యేక విజయం

"దావోస్ పర్యటనలో రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్ర ప్రభుత్వం ఆకర్షించింది. ఇది చాలా ప్రత్యేక విజయం" అని రేవంత్‌రెడ్డి అన్నారు. అక్రమ నిధులతో కొందరు విష ప్రచారం చేస్తున్నా కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి ప్రభుత్వంపై విశ్వాసం చాటాయని కొనియాడారు. "2004 కంటే ముందున్న తెలుగుదేశం ప్రభుత్వం అనుసరించిన విధానాలు రాష్ట్ర ప్రయోజనాలకు అనుకూలంగా ఉంటే తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని కొనసాగించింది. ఇప్పుడు కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన విధానాల్లో మేలు చేసేవి ఏమైనా ఉంటే రాజకీయాలను పక్కనబెట్టి మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం" అని చెప్పారు. హైదరాబాద్‌లో పెట్టుబడుల మీద అపోహలు, అనుమానాలు సృష్టిస్తూ విష ప్రచారం చేయడం ద్వారా రాష్ట్ర ఆర్థిక మూలాలను దెబ్బ తీయాలని బీఆర్ఎస్ కుట్రలు పన్నుతోందని రేవంత్ ఆరోపించారు. తాము విపక్షంలో ఉండగా ఏనాడూ అలా ప్రవర్తించలేదని, రాష్ట్రానికి పెట్టుబడులు వస్తే వ్యతిరేకించలేదని అన్నారు. సింగపూర్‌తో చేసుకున్న నైపుణ్యాల అభివృద్ధి ఒప్పందం యువతకు భారీ ఎత్తున ఉపాధి కల్పించబోతోందని చెప్పారు.

అటెన్షన్ సీకింగ్ డిజార్డర్‌తో బాధ పడుతున్నడు

అమెజాన్, సన్ పెట్రో కెమికల్స్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్... ఇలా అనేక ప్రముఖ సంస్థలు ఒప్పందాలు చేసుకుంటే కొందరు లేకితనంతో, అజ్ఞానంతో మాట్లాడుతున్నారని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఒప్పందాలపై అనుమానాలు ఉండే ధ్రువీకరించుకోవాలని సూచించారు. పెట్టుబడులను స్వాగతించే విశాల హృదయం లేని వారు మౌనంగా ఉండాలని సీఎం సలహా ఇచ్చారు. ఏ ఏ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నామో జాబితాలు, ఫోటోలు అన్నీ బహిరంగంగానే ఉన్నాయని గుర్తు చేశారు. పెళ్లికి పోతే పెళ్లి కుమారుడిలా, చావుకు పోతే శవంలా అందరి దృష్టి తనపైనే ఉండాలనే ఒక రకమైన జబ్బుతో కేటీఆర్ బాధ పడుతున్నారని రేవంత్ పరోక్షంగా వ్యాఖ్యానించారు. అటెన్షన్ సీకింగ్ డిజార్డర్‌తో బాధ పడుతున్న నాయకుడిని మంచి డాక్టర్‌కు చూపించాలని, డబ్బులు తక్కువ పడితే సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఇప్పిస్తానని అన్నారు. ఈ కారు రేసింగ్‌ను రద్దు చేసి పెట్టుబడుల అవకాశాలు దెబ్బ తీశారంటూ తన మీద క్రిమినల్ కేసు పెట్టాలంటూ బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంపై రేవంత్‌రెడ్డి స్పందించారు. తాము విదేశాల నుంచి పెట్టుబడులు తెచ్చామని, విదేశాల్లో సొమ్ము దాచుకున్న నేత తరఫున ఫిర్యాదు చేసిన ప్రవీణ్ కుమార్ బానిస మనస్తత్వం నుంచి బయటకురావాలన్నారు. భారీగా పెట్టుబడులు సాధించినందుకు రాష్ట్రంలో అంతా సంతోషపడుతుంటే ఒకే ఒక్కడు విపరీతంగా బాధ పడుతున్నాడని వ్యాఖ్యానించారు. మంత్రి శ్రీధర్‌బాబు కూడా మీడియాతో మాట్లాడారు. ఒప్పందాలతోనే సంబరపడిపోవడం లేదని, ఇవి అమల్లోకి వచ్చి స్థానికులకు ఉపాధి అవకాశాలు వచ్చినప్పుడే విజయం సాధించినట్లని వ్యాఖ్యానించారు. మూసీ ప్రక్షాళనకు సింగపూర్ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. సింగపూర్ ఐటీఈతో ఒప్పందంతో యంగ్ ఇండియా స్కిల్స్ యునివర్సిటీలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్త సిలబస్ ప్రవేశ పెట్టడానికి వీలు కలిగిందన్నారు. సింగపూర్‌తో రూ.4 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నామని చెప్పారు.దావోస్ ఒప్పందాలతో 51,400 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. మల్టీవ్యాక్ అనే స్విస్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయనుందని తెలిపారు. "గతేడాది 18 కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంటే అందులో 17 అమల్లో ఉన్నాయి. 10 కంపెనీలు నిర్మాణాలు ప్రారంభించి 70శాతం పనులు పూర్తయ్యాయి. మరో 7 ప్రాజెక్టులు ప్రారంభ దశలో ఉన్నాయి" అని వివరించారు.

కొత్తగా రెండు ఐటీ పార్కులు

మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి

హైదరాబాద్, జనవరి 28: హైటెక్ సిటీ తరహాలోనే హైదరాబాద్ శివార్లలో కొత్తగా రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. ఇందుకోసం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఐటీ రంగంలో హైదరాబాద్ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రముఖ కంపెనీలు ఇక్కడ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొస్తున్నాయని అన్నారు. హైదరాబాద్‌లో రూ.100 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన 'డ్యూ' సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులతో సచివాలయంలో మంత్రి సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ రెండు ఐటీ పార్కులకు ఏయే ప్రాంతాలు అనుకూలంగా ఉన్నాయనే విషయమై అధికారులు అధ్యయనం చేస్తున్నారని చెప్పారు. నగరంలో ఎక్కడి నుంచైనా ఈ పార్కులకు చేరుకునేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. హైదరాబాద్‌లో 100 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన డ్యూ సాఫ్ట్‌వేర్ కంపెనీని సంతోషంగా ఆహ్వానిస్తున్నామని, ప్రభుత్వం తరఫున పూర్తిగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఐదేళ్లలో ఈ సంస్థ 900 మందికి ఉపాధి అవకాశాలను కల్పించనుందని పేర్కొన్నారు.

**ఎక్స్ పీరియం పార్క్ బాగా నచ్చింది.. ఇక్కడ షూటింగ్ చేస్తా**

రంగారెడ్డి, జనవరి 28: ప్రపంచంలోని అతి పెద్దదైన ఏకో ఫ్రెండ్లీ పార్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మెగాస్టార్ చిరంజీవి మంగళవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ... "ఎక్స్ పీరియం పార్క్ మీకంటే ముందు నాకు బాగా నచ్చింది. ఎక్స్ పీరియం పార్క్ హైదరాబాద్‌కు తలమణికంగా మారుతుంది. రామ్‌దేవ్ 2000 సంవత్సరంలో మొదలు పెట్టారు. ఇక్కడ ఏర్పాటు చేసిన చెట్లు అన్ని నన్ను టెంప్ట్ చేస్తున్నాయి. రామ్‌దేవ్ చాలా రీసెర్చ్ చేసి విదేశాల మొక్కలు తెచ్చి నాటారు. ఇక్కడ అద్భుతమైన కలాఖండాన్ని నిర్మించారు" అంటూ కొనియాడారు. ముఖ్యమంత్రి ఈ పార్క్‌ను చూసి ముచ్చట పడ్డారని తెలిపారు. ఈ పార్క్‌లో వెడ్డింగ్స్, ఈవెంట్స్ ప్లాన్ చేసుకోవచ్చని తెలిపారు.
ఈ పార్క్‌తో చాలా మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. రామ్‌దేవ్ ఒక వ్యాపారిలా కనిపించరని.. ఆయన ఒక కళాకారునిగానే కనిపిస్తారన్నారు. హైదరాబాద్ శివారులో ఎక్స్ పీరియం పార్క్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని.. అందుకే మనసుకు దగ్గరయ్యారని తెలిపారు. 25 ఏళ్లుగా రామ్‌దేవ్ మొక్కలు, శిలలపై రీసెర్చ్ చేస్తున్నారని అన్నారు. ఎక్స్ పీరియం పార్క్ తెలంగాణ రాష్ట్రానికి అందం తెస్తుందని.. ఈ పార్క్ ను కళాహృదయంతో చూడాలని అన్నారు. ఎవరైనా భూములు ఉంటే రియల్ ఎస్టేట్ చేస్తున్నారని.. డబ్బులు ఉంటే వ్యాపారం చేస్తున్నారని.. కాని రాందేవ్ ఫ్యాషన్‌తో ఇక్కడ పార్క్ డెవలప్ చేశారని చెప్పారు. వచ్చే చలికాలంలో ఇక్కడ సినిమా షూటింగ్ చేస్తా అని చెప్పినట్లు మెగాస్టార్ చిరంజీవి పేర్కొన్నారు.

ఇది పనికిమాలిన పిటిషన్...

చిలుకూరులోని ప్రొద్దుటూరు వెస్టన్ సెంటర్‌లో ఎక్స్‌పీరియం పార్క్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, మెగాస్టార్ చిరంజీవి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. 150 ఎకరాలలో అంతర్జాతీయ స్థాయిలో రామ్‌దేవ్‌రావు ఏర్పాటు చేసిన పార్కులో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 25 వేల జాతులకు సంబంధించిన మొక్కలు ఉన్నాయి. అర్జెంటీనా, ఉరుగ్వే, మెక్సికో, సౌత్ అమెరికా, స్పెయిన్, ఇటలీ, న్యూగినియా, ఆస్ట్రేలియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా, మలేషియా తదితర దేశాల నుంచి అరుదైన మొక్కలు, చెట్లు, రకరకాల స్టోన్స్, అందమైన శిలలు సేకరించి గార్డెన్‌ను ఏర్పాటు చేశారు.

# ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వర్సెస్ మేయర్ సునీల్ రావు

కరీంనగర్: జిల్లాలో రాజకీయాలు వేడెక్కాయి మాజీ మంత్రి గంగుల కమలాకర్ వర్సెస్ మేయర్ సునీల్ రావు గా పరిస్థితి ఉంది. ఒకరిపై ఒకరు పోటా పోటీ ఫిర్యాదులు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లపై సీపీకి మేయర్ ఫిర్యాదు చేశారు. అలాగే సునీల్ రావుపై జిల్లా కలెక్టర్‌కు బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఫిర్యాదు చేశారు. కాగా మంగళవారంతో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం పదవి కాలం ముగియనుంది. ఈరోజు వీడ్కోలు సమావేశం జరగనుంది. అయితే కార్పొరేటర్ల హాజరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మేయర్ సునీల్ రావు వస్తే.. గొడవలయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. కాగా సునీల్ రావు ఇటీవల బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి చేరారు.

మేయర్‌ను సస్పెండ్ చేయాలి..

మరోవైపు నగరపాలక సంస్థలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న మేయర్ యాదగిరి సునీల్ రావును వెంటనే సస్పెండ్ చేయాలని, ఐదేళ్లలో ఆయన చేసిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి చట్టపరంగా శిక్షించాలని డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి హరిశంకర్, బీఆర్ఎస్ కార్పొరేటర్లు డిమాండ్ చేస్తున్నారు. సోమవారం డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ ఆధ్వర్యంలో 31 మంది కార్పొరేటర్లు కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి మేయర్ సునీల్ రావుపై అవిశ్వాస నోటీసుతోపాటు సస్పెండ్ చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ టికెట్‌పై కార్పొరేటర్‌గా గెలిచి మేయర్‌గా ఎన్నికైన సునీల్‌రావు ఐదేళ్లలో నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల్లో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అధికారం కోసం బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరారని, సునీల్‌రావు అవినీతిపై విచారణ జరిపి శిక్షించాలని అన్నారు.

బీజేపీలోకి సునీల్ రావు..

కాగా లోక్ సభ ఎన్నికల సమయంలో ఎంపీ బండి సంజయ్ కుమార్‌పై విమర్శలు చేసిన మేయర్ సునీల్ రావు, ఎన్నికల తరువాత ఒక్కసారిగా యూటర్న్ తీసుకున్నారు. ఎంపీ సహకారంతోనే స్మార్ట్ సిటీ పనులు కంప్లీట్ అయ్యాయని, ఆయనే ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేయించారని ప్రశంసల వర్షం కురిపించారు. తర్వాత బండి సంజయ్ కేంద్ర మంత్రి అయ్యాక కార్పొరేటర్లందరినీ తీసుకెళ్లి సన్మానం చేయడం, పలుమార్లు ఆయనతో భేటీ కావడంతో అప్పట్లోనే మేయర్ చూపు బీజేపీ వైపు ఉందనే ప్రచారం జరిగింది. అప్పటి నుంచే ఆయన బీఆర్ఎస్ తో కూడా కాస్త దూరం పాటిస్తూ వచ్చారు. ఈ క్రమంలో కరీంనగర్‌లోని గోదాంగడ్డ ఎస్‌బీఎస్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం జరిగిన సమావేశంలో సునీల్ రావు, ఆయన అనుచరులు బీజేపీలో చేరారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీల్‌రావు మాట్లాడుతూ.. 'గంగుల కమలాకర్.. కంట్రోల్‌లో ఉండాలె, నాపై చిల్లర ఆరోపణలు చేస్తే అందరి చిట్టా విప్పుతా, మానేరు రివర్ ఫ్రంట్, కేబుల్ బ్రిడ్జి పనుల్లో ఏం జరిగిందో నా వద్ద ఆధారాలు ఉన్నాయి' అన్నారు.

అధికారంలో ఉన్న పార్టీలోకి వెళ్లడం సునీల్ రావు నైజం.. గంగుల కమలాకర్..

'మేయర్ సునీల్‌రావు స్వార్థపరుడు.. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్తాడు, వెన్నుపోటు పొడవడం ఆయనకు అలవాటే' అని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విమర్శించారు. కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి వచ్చి దొడ్డి దారిన మేయర్ అయ్యారని, ఆయనకు పదవి ఇవ్వొద్దని ఆరోజే చెప్పామన్నారు. అవినీతి బయట పడకుండా, కేసుల నుంచి తప్పించుకునేందుకు బీజేపీలో చేరుతున్నాడని విమర్శించారు.

**తెలంగాణ రాష్ట్రాన్ని వన్ ట్రిలియన్ ఎకానమీగా**

# తీర్చిదిద్దడమే లక్ష్యం

విభేదించినా రాష్ట్ర అభివృద్ధి విషయంలో రాజకీయ వివాదాలకు వెళ్లొద్దని హితవు పలికారు. పెట్టుబడులకు అవసరమైన భూ కేటాయింపులు చేసి అన్ని రకాలుగా ఆ సంస్థలను ప్రోత్సహిస్తామన్నారు. మనందరం కలిసి కష్టపడితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. సింగపూర్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఐటీఈ సంస్థతో కూడా ఒప్పందాలు చేసుకున్నామని తెలిపారు. ఇది భవిష్యత్‌లో మన సాంకేతికను పెంపొందించడానికి ఉపయోగపడుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.
"విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకురావాలనేది మా ప్రయత్నం. వాళ్లు ఇక్కడి నుంచి విదేశాలకు నిధులు తరలించారు. ఇక్కడ కొల్లగొట్టిన సొమ్మునే విదేశీ పెట్టుబడులుగా చూపారు. మేం విఫలమైతే పైశాచిక ఆనందం పొందాలని కొందరు చూశారు. ఇతర రాష్ట్రాల కంటే గొప్పగా పెట్టుబడులు సాధించాం. అసూయతోనే మమ్మల్ని అభినందించడం లేదు. భారీ పెట్టుబడులు తేవడం చూసి కొందరికి కడుపుమంటగా ఉంది. ప్రతిపక్షంలో ఓ నేత అటెన్షన్ డిజార్డర్‌తో బాధపడుతున్నారు. చాలా సంస్థలు మన పెవిలియన్‌కు వచ్చి ఒప్పందాలు చేసుకున్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో ఈస్థాయిలో పెట్టుబడులు రాలేదనే అక్కసుతో ఉన్నారు. ఎనర్జీ పాలసీతోనే తెలంగాణలో పెట్టుబడులు పెరిగాయి. అంతర్జాతీయ సంస్థలను హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకు దావోస్ వెళ్లాం. ప్రపంచ ఆర్థిక సదస్సులో భారీగా పెట్టుబుడులపై ఒప్పందాలు చేసుకున్నాం. తెలంగాణలో పెట్టుబడులపై కొందరు దుష్ప్రచారం చేశారు. కానీ ఇన్వెస్టర్లు మాపై పూర్తి విశ్వాసం ఉంచారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచుతూ భారీ పెట్టుబడులతో... వ్యాపారవేత్తలు ముందుకు వచ్చారు. తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. స్కిల్ డెవలప్‌మెంట్ వర్సిటీ కోసం సింగపూర్ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నాం. స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఇదో అద్భుత పరిణామం" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణకు భారీగా పెట్టుబడులు: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

దావోస్ పర్యటనలో గతేడాది కంటే నాలుగు రేట్లు ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణ ప్రజలు, యువతకు మేలు చేయాలనేదే తమ ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. ఎన్ని విమర్శలు చేసినా సలహా లాగే తీసుకున్నామన్నారు. సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని నిర్ణయించామని అన్నారు. సాంకేతిక నైపుణ్యం, విద్యార్థుల బదిలీ బరిగేలా ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. రూ.450 కోట్లతో స్కిల్ సెంటర్ ఏర్పాటుకు క్యాపిటలాండ్ ముందుకు వచ్చిందని చెప్పుకొచ్చారు. స్విట్జర్లాండ్‌కు చెందిన %ఖదీూ%, మల్టీవాక్ గ్రూప్‌తో ఒప్పందాలు చేసుకున్నామని వివరించారు. దావోస్ పర్యటనలో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని ఉద్ఘాటించారు. వన్ ట్రిలియన్ ఎకానమీ దిశగా అడుగుపడిందని చెప్పారు. మూసీ పునరుజ్జీవం, యువతకు ఉపాధిపై దృష్టిపెట్టామని తెలిపారు. మూసీని ప్రక్షాళన చేసి ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందిస్తామన్నారు. హైదరాబాద్ అంటేనే .. బిజినెస్ అనే బ్రాండ్ ఏర్పడిందని చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యాలకు హైదరాబాద్‌ను కేంద్రంగా మారుస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

## పల్లికి మద్దతు ధర అడిగినందుకు రైతన్నలపై చెయ్యి చేసుకోబోయిన కేవీయన్ రెడ్డి

**కల్వకుర్తి ప్రతినిధి జనవరి 28 (అక్షరం న్యూస్)**

కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో సిఎం సొంత నియోజకవర్గం కల్వకుర్తి లో పల్లికి మద్దతు ధర అడిగినందుకు రైతుపై చేయి చేసుకో పోయినా సిఎం రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడు కే వి ఎన్ రెడ్డి. ఒక్కసారిగా పల్లి రైతన్నలు ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం దోపిడి రాజ్యం అంటూ నినాదాలతో దద్దరిల్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలపై రౌడీయిజం చేస్తుంది. తమకు న్యాయం చేయాలని పల్లి రైతన్నలు కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో ధర్నాకు దిగారు. పల్లీ రైతన్నలతో మాట్లాడడానికి సీఎం రేవంత్ రెడ్డి ఊరు కొండారెడ్డిపల్లి కి చెందిన రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కెవిఎన్ రెడ్డి. వెల్దండ మండలానికి చెందిన విజయ్ కుమార్ రెడ్డి. రైతన్నలతో మాట్లాడుతూ రైతన్నలు తమకు న్యాయం చేయమని అడిగినందుకు కోపంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేవీఆర్ రెడ్డి రైతన్నలపై చేయి చేసుకోవడానికి చూశాడు. రైతన్నలు ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం దోపిడి రాజ్యం అంటూ నినాదాలు చేయడం జరిగింది.



## ఏకో ఫ్రండ్లీ పార్కు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, మెగాస్టార్ చిరంజీవి

దీని కోసం సుమారు రూ. 150 కోట్లు ఖర్చు చేశారు. ఒక్కో శిల్పానికి రూ. 5 లక్షల నుంచి కోటి రూపాయల వరకు ఖర్చు చేశారు. 1,500 మంది కూర్చునేలా ఇండియాలోనే అతిపెద్ద హాంపీ థియేటర్‌ను ఏర్పాటు చేశారు. 30 అడుగుల ఎత్తులో 20 స్టెయిన్ లెస్ స్టీల్ శిల్పాలు ఏర్పాటు చేసి వాటిని ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. రూ. 50 కోట్లతో 12 ఎకరాలలో మ్యాన్‌మేడ్ బీచ్ ఏర్పాటు చేశారు. 40 గదులు, 20 కాటేజీలతో సుందరమైన సహజ రిసార్టు ద్వీపంగా తీర్చిదిద్దారు. పీవెడ్డింగ్, పోస్టు వెడ్డింగ్, ఫొటో షూట్‌లకు ఎక్స్‌పీరియంను రామ్‌దేవ్‌రావు ఎంతో శ్రమకోర్చి ఏర్పాటు చేశారు. దేశానికి గర్వకారణంగా, రాష్ట్ర ప్రతిష్టకు చిహ్నంగా, హైదరాబాద్‌కు ఐకానిక్‌గా ఎక్స్‌పీరియం ఉంటుందన్నారు.

**సినీ ఇండస్ట్రీకి ప్రభుత్వం**

# అండగా ఉంటుంది

వాటిని మరింతమెరుగుపుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. సినిమా ఇండస్ట్రీని మరింత విస్తరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. త్వరలోనే వాటి వివరాలను వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేంద్ర, సినీ నిర్మాతల మండలి ప్రెసిడెంట్ దామోదర్ ప్రసాద్, తెలంగాణ ఫిలిం ఛాంబర్ సెక్రటరీ అనుపమ రెడ్డి, ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్, నల్గొండ డీసీఎంఎస్ చైర్మన్ బొల్లా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఆ విషయం**

# తెలియదు..

ఫిబ్రవరి 11వ తేదీ తర్వాత అవిశ్వాసం పెట్టాలి అంటే ముందుగా కార్పొరేటర్లు, ఎక్స్ ఆఫీసియో సభ్యులు 98 మంది కలెక్టర్‌కు లెటర్ ఇవ్వాలని అన్నారు.
అదంతా అవ్వాలి అంటే మార్చి అవుతుందని చెప్పారు. ఈ నెల 30వ తేదీన జరిగే జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్‌లో ప్రజా సమస్యలపై చర్చ జరగాలని అన్నారు. అందుకు అందరూ సహకరించాలని చెప్పారు. ఇది ఎలక్షన్ ఇయర్.. అభివృద్ధిపై కార్పొరేటర్లు దృష్టి పెట్టాలని అన్నారు. గొడవలు చేసేందుకు కౌన్సిల్ వేదిక కాదని చెప్పారు. మళ్లీ కార్పొరేటర్‌గా తాను పోటీ చేయనని అన్నారు. మళ్లీ మేయర్ అయ్యే ఆలోచన తనకు లేదని తెలిపారు. తనపై అవినీతి ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ నాయకులకు తన గురించి తెలుసునని చెప్పారు. అక్రమంగా ఆస్తి సంపాదించాల్సిన అవసరం, ఖర్మ తనకు లేదని అన్నారు. బీఆర్ఎస్‌లో తాను ఉంటే చేయని ఆరోపణలు, ఇప్పుడు ఎందుకు చేస్తున్నారో అందరికీ తెలుసునని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం**

# రిజర్వేషన్ ఇవ్వాలి

డిమాండ్ చేశారు. సోమవారం కాచిగూడ అభినందన గ్రాండ్ హోటల్‌లో బీసీ సంక్షేమ సంఘం మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శ్రీరామ్ జ్ఞానేశ్వర్‌కు ఆయన నియామక పత్రం అందజేసి మాట్లాడారు.

కుల గణన పూర్తయినప్పటికీ రిజర్వేషన్లు పెంచడానికి ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. సర్పంచ్, ఎంపీటీస్, జడ్పీటీసీ(%ఖుతీజూఖఅష్ట్ర, పీూ,గ్రుజ%)లలో బీసీలకు 20 శాతం మాత్రమే రిజర్వేషన్లు ఉన్నాయని, వాటిని 42 శాతం పెంచితేనే బీసీలు రాజకీయంగా అభివృద్ధి సాధిస్తారని అన్నారు. విద్య, ఉద్యోగ రంగాలలో కూడా బీసీ రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాలని, బీసీలలోని అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక్కొక్క దానికి వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో బీసీ సంఘాల నేతలు నీల వెంకటేష్‌బీ వేముల రామకృష్ణ, జిల్లపల్లి అంజి, నంద గోపాల్, మట్ట జయంతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాకు ఫిర్యాదులు..

మంగళవారం ఉదయం హైడ్రా అధికారులు తొలగించేశారు.

సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పెద్ద చెరువు సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను హైడ్రా కూల్చివేసింది. వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి చెందిన ప్రహరీ గోడను గతంలో అధికారులు కూల్చివేశారు. అయితే తిరిగి మరోసారి అక్కడ ఫెన్సింగ్‌ను నిర్మించారు. దీనిపై ఐలాపూర్ రాజగోపాల్ నగర్, బందంకొమ్ము ప్రాంతాల్లో స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు మరోసారి ఫెన్సింగ్‌ను కూల్చివేశారు. అమీన్ పూర్ చెరువు కబ్జా చేసి నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. అక్రమాలపై వచ్చిన పలు ఫిర్యాదుల ఆధారంగా హైడ్రా అధికారులు విచారణ చేపట్టారు. ఆక్రమణ జరిగినట్లు తేలడంతో కూల్చివేతకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. దీంతో వెంటనే హైడ్రా బుల్డోజర్లు అక్కడకు చేరకుని కూల్చివేతలు జరిపాయి.

కొన్నేళ్లుగా పోరాటం...

అమీన్ పూర్ పెద్ద చెరువుకు అనుకుని ఉన్న పద్మావతి నగర్ లేఅవుట్ ఆక్రమణకు గురైంది. 193, 194, 323 సర్వే నెంబర్లో 24 ఎకరాల్లో పద్మావతి లే అవుట్ విస్తరించి ఉంది. రాజకీయ పలుకుబడితో లే అవుట్‌ను కబ్జా చేసి చుట్టూ ప్రహరీ నిర్మించారు కబ్జా దారులు. ఏపీకి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే, అతని అనుచరులు కబ్జాకు పాల్పడ్డారని బాధితులు ఆరోపిస్తున్నారు. సుమారుగా 2006 నుంచి ఈ అంశంపై బాధితులు పోరాడుతున్నారు. ఏళ్లుగా స్థానికంగా ఎవరు పట్టించుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. మొత్తం 294 ప్లాట్స్‌తో పద్మావతి నగర్ లే అవుట్ ఏర్పాటు చేశారు. గత నాలుగు నెలల క్రితం మొదటగా హైడ్రాను బాధితులు ఆశ్రయించారు. సర్వే చేసి మూడు నెలల క్రితం చుట్టూ నిర్మించిన గోడను హైడ్రా కూల్చివేసింది. అయితే హైడ్రా కూల్చివేతల తరువాత కొద్ది రోజులకే ఐరన్ ఫెన్సింగ్‌కు కబ్జా దారులు వేశారు. దీనిపై మరోసారి హైడ్రా ప్రజావాణిలో బాధితులు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదుతో హైడ్రా మరోసారి కూల్చివేతలు చేపట్టింది.

గతంలో కూడా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసిన విషయం తెలిసిందే. అమీన్‌పూర్‌లో అక్రమ నిర్మాణాలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా.. వాటిని కూల్చివేసింది. వందనపురి కాలనీ సర్వేనెంబర్ 848లో రోడ్డున ఆక్రమించి నిర్మించిన ఇళ్లను హైడ్రా కూల్చివేసింది. ఇళ్ల నిర్మాణంపై ఫిర్యాదులు అందడంతో వెంటనే స్పందించిన హైడ్రా... అక్కడకు చేరుకుని ఇంటిని ప్రొక్లైనర్ల సహాయంతో నేటమట్టం చేసింది. భారీ బందోబస్తు నడుమ హైడ్రా కూల్చివేతలు చేసింది. హైడ్రా కూల్చివేతలపై వందనపురి కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. చాలా కాలంగా అక్రమ ఇళ్ల నిర్మాణంపై పోరాటం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఎన్నో సార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధకారులు ఎవరూ పట్టించుకోలేదని.. చివరకు హైడ్రాకు ఫిర్యాదు చేసిన రోజుల వ్యవధిల్లోనే అక్రమంగా నిర్మించిన ఇళ్లను కూల్చివేసిందని కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# లాభదాయక ఆయిల్ పామ్ పంటను రైతులు సాగు చేయాలి..

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో**
**ఆయిల్ పామ్ పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్..**









**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 28 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లాలో లాభదాయక ఆయిల్ పామ్ పంటను అధిక సంఖ్యలో రైతులు సాగు చేయాలని, ఆ దిశగా జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో ఆలస్యం రామారావు పండిస్తున్న ఆయిల్ పామ్ పంటలను పరిశీలించారు. ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న రైతులతో కలెక్టర్ ముచ్చటించారు. గతంలో ఏ పంటలు సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో పంట వేశారు, అంతర్ పంటల సాగు ఎలా ఉంది, ఆయిల్ పామ్ పంట సంవత్సరానికి ఎంత దిగుబడి వస్తుంది, నీటి వనరులు ఎలా ఉన్నాయి వంటి వివిధ అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఆయిల్ పామ్ పంట వేసేందుకు ప్రభుత్వం మొక్కల సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్ సదుపాయ కల్పనకు సబ్సిడీ, మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర్ పంట పెట్టుబడులకు కొంత సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.

ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులు బాగు పడతారని, 4 సంవత్సరాల నుంచి ఆయిల్ పామ్ పంట వల్ల ఆదాయం రావడం ప్రారంభమవుతుందని, 7వ సంవత్సరం నుంచి పూర్తిస్థాయి పంట వస్తుందని, రైతులకు అద్భుతంగా ఆదాయం లభిస్తుందని, పరిసరాలలోని ఇతర రైతులు కూడా ఆయిల్ పామ్ పంట సాగు చేసేలా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామంలోని చెరువుల వద్ద శిఖం భూములు ఆక్రమణలకు గురయ్యాయని రైతులు ఫిర్యాదు చేయగా, విచారణ చేసి చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. చెరువుల కబ్జా, ఆక్రమణలపై విచారణ చేసి ఫిబ్రవరి 15 లోపు నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్, మండల తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ లను ఆదేశించారు.

పామ్ ఆయిల్ పంట కోత యంత్రాలు సబ్సిడీపై అందించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ద్వారా ఆయిల్ పామ్ పంట వెయ్యి ఎకరాలలో క్లస్టర్ ఉంటే రైతులకు లాభం అయ్యే విధంగా లేబర్ సరఫరా చర్యలు చేపడతామని అన్నారు.

గ్రామంలో అర ఎకరం వరకు లీజ్ కు ఇస్తామని నెల రోజుల వ్యవధిలో క్లస్టర్ హైరింగ్ సెంటర్ ఏర్పాటు చేసి అత్యాధునిక వ్యవసాయ పరికరాలు రైతులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు సరఫరా చేసే ప్రతి ఆయిల్ పామ్ మొక్కకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు.

గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలు వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సాదా బైనామా దరఖాస్తులకు ప్రభుత్వం నుంచి వచ్చే పరిష్కారం మేరకు జిల్లాలో చర్యలు చేపడతామని అన్నారు.

ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఉద్యానవన శాఖ అధికారి జి నగేష్, రఘునాథపాలెం మండల తహసీల్దార్ విల్సన్, గోద్రెజ్
ఆగ్రో వెట్ లిమిటెడ్ మేనేజర్ ఏ. రామకృష్ణ, టి.ఎస్.ఎం.ఐ.పీ నాగమణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి మంత్రి తుమ్మల లేఖ..

**ఆర్. ఓ. ఎన్. హెచ్ ఏఐ కి కూడా లేఖ రాసిన మంత్రి**
**ఖమ్మం జిల్లా రహదారులను విస్తరించాలని తుమ్మల వినతి...**
**పలు బ్రిడ్జిలను నూతన నిర్మాణాలు చేపట్టాలని కోరిన మంత్రి...**

**రహదారులతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయండి ..**
**రహదారుల విస్తరణతో పర్యాటకం అభివృద్ధి చెందుతుంది..**
**పలు జాతీయ రహదారుల నిర్మాణం చేయాలని కోరిన మంత్రి తుమ్మల..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 28 (అక్షరంన్యూస్)**



కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన లేఖలో పేర్కొన్నారు. రహదారుల నిర్మాణంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల అన్నారు.

ఈ లేఖలో ప్రధానరహదారుల అభివృద్ధి, బ్రిడ్జిల నిర్మాణం, బ్రిడ్జిల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, సైడ్ డ్రైన్ నిర్మాణం, నూతన జాతీయ రహదారుల నిర్మాణం, పాత బైపాస్ మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. జాతీయ రహదారుల నిర్మాణంతో
పక్క రాష్ట్రాలకు రవాణా వ్యవస్థ మెరుగు పడుతుందన్నారు. దేశంలోనే దక్షిణ అయోధ్యగా పేరుందిన భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం, గిరిజన సంప్రదాయానికి నిలువుటద్దమైన (తెలంగాణ కుంభమేళ) కు
దేశ నలుమూలల నుంచి అత్యధిక సంఖ్యలో పర్యాటకులు, భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. దీంతో పాటు మెరుగైన ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, రాకపోకలకు ఉంటుందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను ఇప్పుడు రాష్ట్రాలకు ఎగుమతి చేసేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు.పర్యాటక అభివృద్ధికి రహదారుల నిర్మాణంతో దోహదపడుతుందన్నారు. రోడ్ల నిర్మాణంతోనే ప్రగతి బాటకు అడుగులు పడతాయన్నారు. అలాగే రీజనల్ ఆఫీసర్ నేషనల్ హైవేస్ హైదరాబాద్ కు లేఖ రాశారు.

లేఖలో ప్రస్తావించిన ప్రధాన వివరాలు ఇలా....

ఖమ్మం నాయుడుపేట జంక్షన్ నుండి మున్నేరు బ్రిడ్జి వరకు నాలుగు లైన్ల రహదారి, డివైడర్ మరియు సెంట్రల్ లైటింగ్ మంజూరి చేయాలని (3 బ్లాక్ స్పాట్స్ ఉన్నందున) కేంద్ర మంత్రిని కోరారు.

ఖమ్మం అశ్వరావుపేట రోడ్డులో కొణిజర్ల, కల్లూరు, పెనుబల్లి, దమ్మపేట నాలుగు పట్టణాలలో నాలుగు లైన్ల రహదారి నిర్మాణం, సైడ్ కాలువలు, డివైడర్ మరియు సెంట్రల్ లైటింగ్ మంజూరి చేయాలన్నారు.

వైరా వద్ద కట్టలేరు వాగుపై, సత్తుపల్లి వద్ద తమ్మిలేరు వాగుపై బ్రిడ్జిలను విస్తరించి నూతనంగా నిర్మించాలని లేఖలో పేర్కొన్నారు.

నూతనంగా 365 ఎ జాతీయ రహదారి కోదాడ ఖమ్మం మధ్య నిర్మించడం జరిగిందని, గతంలో నిర్మించిన రోడ్డును అభివృద్ధి చేయకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తక్షణమే కోదాడ ఖమ్మం రోడ్డులో వెంకటగిరి నుంచి వెంకటాపురం వరకు రోడ్డును విస్తరించి అభివృద్ధి చేయాలని కోరారు.

సారపాక నుంచి ఏటూరునాగారం వరకు నూతన జాతీయ రహదారిని మంజూరి ఇవ్వాలని కోరారు. జాతీయ రహదారితో అశ్వాపురం, మణుగూరు వద్ద పారిశ్రామిక అభివృద్ధి మరియు భద్రాచలం, మేడారం భక్తులకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు.

జగ్గయ్యపేట నుండి కొత్తగూడం వరకు వయా బోనకల్, వైరా, తల్లాడ నూతన జాతీయ రహదారి మంజూరి చేయాలని దీనివల్ల రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందన్నారు.

సారపాక నుండి రేచర్ల (ఆంధ్రప్రదేశ్) వయా బూర్గంపాడు, వెంకటాపురం, ముల్కలపల్లి, దమ్మపేట, మందలపల్లి మరియు అల్లిపల్లి వరకు నూతన జాతీయ రహదారిగా ప్రకటించి, అభివృద్ధి చేయాలన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి!.

## కే రాజన్న ,ఈ నరేష్, సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ,ఐ ఎఫ్ టీ యు జిల్లా నేతలు

**జ్యోతి నగర్ ఎన్టీపీసీ జనవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**


తెలంగాణ స్టేజి – 2 తెలుగు సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు స్థాపన కోసం ఈరోజు ఎన్ టీ పీ సీ లో పర్యావరణం పై ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతున్న సందర్భంగా ముందస్తుగా అరెస్టులు చేయడాన్ని లిసిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టీ యు జిల్లా కమిటీ లు తీవ్రంగా ఖండిస్తున్నామని న్యూ డెమోక్రసీ నేతలు కే రాజన్న ఈ నరేష్ తెలిపారు..

పోలీసులు అక్రమంగా తెల్లవారుజామున 3. గంటలకు ఐ ఎఫ్ టీ యు జిల్లా ఉపాధ్యక్షులు చిలుక శంకర్, సి ఐ టి యు నాయకులు మాసాని శంకర్, లక్ష్మారెడ్డి లతో పాటు ఇతర పార్టీల నాయకులను అరెస్ట్ చేయడం జరిగింది.

అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు.

అక్రమ నిర్బంధాల మధ్య ఐదు అంచల భద్రత వలయంలో ప్రజాభిప్రాయ సేకరణ చేయడం ప్రజలకు స్వేచ్ఛగా తన అభిప్రాయాలను చెప్పుకునే అవకాశం లేకుండా పోలీస్ నిర్బంధం మధ్య ప్రజాప్రతికరణ జరిగిందని ముందస్తు అరెస్టుల వల్ల అభిప్రాయాలను చెప్పుకునే అవకాశం లేకుండా ఈ ప్రభుత్వం అక్రమంగా అరెస్టులు చేయడం సరికాదని సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్టీయూ జిల్లా కమిటీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

ఇలాంటి బలవంతపు నిర్బంధం ప్రజాభిప్రాయ సేకరణల వల్ల ప్రజలకు నష్టం తప్ప ప్రజా కు ఎలాంటి ప్రయోజనం లేదని ప్రజల స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను చెప్పుకునే అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు



# పేద మహిళలకు గుర్తించి కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలి





**జ్యోతి నగర్ ఎన్టీపీసీ జనవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సంఘాలలో లేని పేద మహిళలను గుర్తించి కొత్త సంఘాలను ఏర్పాటు చేయించాలని మెప్మా సిబ్బందిని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళ వారం ధన శ్రీ పట్టణ సమాఖ్య ప్రతినిధులు , ఆర్ పి లతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త స్వశక్తి సంఘాల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని అన్నారు . అలాగే అర్హత లేని సభ్యులను , పని చేయని సంఘాలను గుర్తించి తొలగించాలని అన్నారు. స్వశక్తి సంఘాలకు బ్యాంక్ లింకేజ్ ఇప్పించాలని అన్నారు. స్త్రీ నిధి ద్వారా భీమా సౌకర్యంతో పాటు విస్తృత ప్రయోజనాలు ఉన్నందున అమలు చేయడానికి ధన శ్రీ పట్టణ సమాఖ్య సహకారం అందించాలని అన్నారు. పి ఎం స్వనిధి లో బాగంగా మరికొంత మంది వీధి వ్యాపారులకు ప్రయోజనం కలగడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వశక్తి సంఘాల , వీధి వ్యాపారుల ఎన్ పి ఎ జాబితా పై దృష్టి సారించి ఋణ బకాయలు వసూళ్లయ్యేందుకు సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో మెప్మా డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ సతీష్ బాబు , స్త్రీ నిధి సంస్థ రీజనల్ మేనేజర్ దుర్గా ప్రసాద్, టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మౌనిక , సి ఓ లు ఊర్మిళ , శ్వేత , శమంత , ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుని సన్మానించిన పెద్దపల్లి ఎమ్మెల్యే



**పెద్దపల్లి టౌన్ జనవరి 28 అక్షరం న్యూస్**

దావోస్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకొని తెలంగాణ రాష్ట్రానికి వేల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చి హైదరాబాద్ కు చేరుకున్న ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మరియు తదితర నాయకులతో కలిసి శాలువాతో సత్కరించారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

# ఉద్రిక్తతల నడుమ ప్రశాంతంగా ముగిసిన ఎన్టిపిసి ప్రజాభిప్రాయ సేకరణ...

## పెద్ద ఎత్తున పోలీసు బలగాల మోహరింపు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి తెలంగాణ ప్రాజెక్టులో 800 మెగావాట్ల మూడు యూనిట్ల నిర్మాణం కోసం ఎన్ టి పి సి జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ అనేక ఉద్రిక్తతల మధ్య ప్రశాంతంగా ముగిసింది. రామగుండం పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజాభిప్రాయ సేకరణకు వస్తున్న ప్రజలకు పోలీసు చెకింగ్ అవాంతరం కలిగించింది. ఈ ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటామని టిఆర్ఎస్ బందు పిలుపు ఇవ్వడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి టిఆర్ఎస్ కాకుండా ఇత వామపక్ష పార్టీలు పర్యావరణ వేత్తలు కూడా ఈ ప్రజాభిప్రాయ శాఖ ఉన్న పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు దాంతో ఈ ప్రజాభిప్రాయ సేకరణ ఎలా జరుగుతుందనే విషయంలో ఉత్కంఠ నెలకొంది ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడిన ఈ ప్రజాభిప్రాయ సేకరణ కచ్చితంగా జరపాలని ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా పెద్ద ఎత్తున ముందస్తు అరెస్టులు కొనసాగించారు ఐ ఎఫ్ టి యు సి ఐ టి యు బి ఆర్ ఎస్ నాయకులను అరెస్టు చేసి మంచిర్యాల జిల్లాలోని జైపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. సమావేశ స్థలానికి మారుతితో కలిసి వస్తున్న మాజీ ఎమ్మెల్యే పోరుకంటి చందర్ ను అరెస్ట్ చేశారు. హఠాత్తుగా ప్రజాభిప్రాయ సేకరణకు వస్తున్న ఎమ్మెల్యే చెంధర్ ను తనిఖీ చేసి విడిచిపెట్టారు మరో నిమిషంలోనే పోలీసులు అతన్ని ఎత్తుకొని పోలీస్ వ్యాన్ లో వేసుకొని జైపూర్ తీసుకెళ్లారు తన కేవలం ప్రజాభిప్రాయ సేకరణలో తన అభిప్రాయం వ్యక్తం చేయడానికి వస్తున్నాను అని మాజీ ఎమ్మెల్యే ఎంత చెప్పినా వినిపించుకోలేదు చివరికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు రహీం ను కూడా అరెస్టు చేశారు. అయితే సభకు వచ్చిన వారిలో ఎంపిక చేసిన కొందరు నాయకులు ప్రసంగించి తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.



# భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**సౌండ్, లైటింగ్, సీటింగ్, వాల్ పెయింటింగ్ ఏర్పాటుతో ఆకర్షణీయంగా కళాక్షేత్రం ఆధునీకరణ...**
**భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి ఆధునికీకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 28 (అక్షరంన్యూస్)**
ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, నగరంలోని భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి కళాక్షేత్రంలో చేపట్టిన ఆధునికీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, కళలకు, కళాకారులకు పుట్టినిల్లు అయిన ఖమ్మం జిల్లాలో ఉన్న భక్త రామదాసు కళా క్షేత్రాన్ని ఆధునీకరించి ఆకర్షణీయంగా తయారు చేయాలన్నారు. భక్త రామదాసు కళా క్షేత్రంలో ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారుచేయడం, కళాక్షేత్రంలో సైడ్ ఫ్యాన్ లను తొలగించి, ఏసి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, వెనుక ఉన్న ప్రేక్షకులకు డయాస్ స్పష్టంగా కనిపించేలా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. కళాక్షేత్రం సౌండ్ ప్రూఫ్, లోపల ఆడియో వ్యవస్థ పక్కాగా ఉండేలా చూడాలని అన్నారు. కళాక్షేత్రంలో ముందు సీట్లలో కూర్చునే ప్రేక్షకులకు ఇబ్బంది కలగకుండా లైటింగ్ ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ అన్నారు. కళాక్షేత్రంలో చేపట్టిన పనులను సకాలంలో పూర్తి చేయాలని, కళాక్షేత్రం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ పరిశీలన సందర్భంగా పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ మహేష్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా ఏర్పాట్లు చేయాలి..**
**సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 28( అక్షరంన్యూస్)**
మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సీక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించి, చేయవలసిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సమన్వయంతో గ్రామీణ మహిళా ఉత్పత్తులు అమ్మేందుకు వీలుగా మహిళా మార్ట్ ను ఖమ్మంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా లోగో, స్టిక్కరింగ్ డిజైన్ తయారు చేయాలని, మహిళా మార్ట్ ప్రత్యేకత తెలిసే విధంగా భవనానికి పెయింటింగ్స్ వేయించాలని, అమ్మే ఉత్పత్తుల వివరాలు, తయారి విధానం, అమ్మే మహిళ స్టోరీనీ డాక్యుమెంట్ చేస్తూ ఫ్లెక్సీ రూపంలో ప్రొడక్ట్ ప్రక్కన ప్రదర్శించే విధంగా చూడాలన్నారు. ప్రైవేట్ షాపింగ్ మాల్స్ లో అనుసరిస్తున్న మోడల్ లను పరిశీలించి మహిళ మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా మార్ట్ లోపల ఫర్నిచర్, ఇతర ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల ద్వారా తయారు చేయబడే వస్తువులకు మంచి మార్కెటింగ్ మన మహిళా మార్ట్ ద్వారా అందించి అధిక ఆదాయం సంపాదించాలని అన్నారు.

ఫిబ్రవరి 3వ వారంలోగా మహిళా మార్ట్ గ్రౌండ్ అయ్యే విధంగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. మహిళా మార్ట్ గ్రౌండ్ అయిన తరువాత మహిళా సంఘాలు వ్యాపార దృక్పథంతో లాభాలు వచ్చే విధంగా నడపాలని అన్నారు.

మహిళా సంఘాల ద్వారా లాభదాయకంగా నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళా మార్ట్ మహిళా సంఘాల ద్వారా తయారు చేసే పదార్థాలకు బ్రాండింగ్ కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి వస్తువుపై మేడ్ ఇన్ ఖమ్మం స్టిక్కరింగ్ ఉండాలని, పదార్థాల బ్రాండింగ్ పెంచేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఇంచార్జ్ ఎస్సీ కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, డిపిఎం దర్గయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ కార్యాలయం ను సందర్శించిన ఎం ఎల్ సి ప్రొఫెసర్ కోదండరాం. తిప్పన సిద్ధులు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 28/ అక్షరం న్యూస్ :**
పట్టణంలోని పాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ కార్యాలయమును ఎంఎల్సి ప్రొఫెసర్ కోదండరాం మరియు మొదటి తరం తెలంగాణ పోరాట యోధులు తిప్పన సిద్ధులు సందర్శించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు ఈ ఇరువురి ని సాదరంగా ఆహ్వానం పలికి ప్రొఫెసర్ కోదండరాం కోదండరామ్ కి పుష్పగుచ్ఛమి చ్చి పూలదండలతో శాలువాతో సత్కరించి కార్యాలయమునకు స్థలము ఇప్పించవలసినదిగా కోరి నిర్మాణమునకు కూడా ప్రభుత్వాన్ని మా సమస్యని తీసుకొని వెళ్లి భవన నిర్మాణము అయ్యేటట్లుగా చూడవలసినదిగా కోరుతూ ఒక మెమోరాండమును సమర్పించనైనది. అలాగే విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ని కూడా పుష్పగుచ్ఛమిచ్చి పూలదండతో మరియు శాలువాతో సత్కరించారు. అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ ప్రొఫెసర్ కోదండరాం మరియు సిద్ధులు మా కార్యాలయాన్ని సందర్శించటం చాలా ఆనందదాయకమన్నారు దాదాపు 850 మంది సభ్యత్వం కలిగిన అతి పెద్ద సంఘంగా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఉందని ఈ కార్యాలయంలో కూర్చొనుటకు మరియు సమావేశాలకు ఈ అద్దె భవనము సరిపోవటం లేదని దయతో మీరు మా విశ్రాంత ఉద్యోగులకు కూర్చొని మా సమస్యల పరిష్కారానికి మరియు మా సంఘం స్వచ్ఛంద సేవలను చేస్తుందని మా కార్యాలయంలో ప్రతినెల ఉచిత నేత్ర వైద్య శిబిరాలను నిర్వహిస్తుందని. అలాగే శ్రీరామనవమి ముక్కోటి తదితర భద్రాచలంలో జరిగే అనేక సేవా కార్యక్రమాలను చేపడుతుందని కావున మాకు ఒక కార్యాలయము నకు స్థలము కేటాయించి ప్రభుత్వం వారు చేపట్టాలని కోరుతూ ఈ ఇరువురి నాయకులకు మెమోరాండంసమర్పించనైనది. కోదండరామ్ మాట్లాడుతూ ఈ కార్యాలయమును పరిశీలించానని కనీసం40 మంది కూడా కూర్చునుటకు ఇబ్బందిగా ఉన్నదని గ్రహించామని మీ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి మీ సీనియర్ సిటిజన్స్ మరియు విశ్రాంత ఉద్యోగులు కూర్చునుటకు కార్యక్రమాలు చేయుటకు స్థలము చాలుదని గ్రహించామని దీనిని వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చి తప్పనిసరిగా స్త లకేటాయింపు చేయిస్తామని హామీ ఇచ్చారు.
శ్రీ సిద్ధులు మాట్లాడుతూ నేను కూడా మీ సంఘ సభ్యుడనేని నేను ఎప్పటికప్పుడు కోదండ రాము ని కలిసి విషయాలు తెలియజేసి కార్యాలయం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని శ్రీ సిద్ధులు తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ సమితి పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి పూనం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ కోశాధికారి డి కృష్ణమూర్తి మాదిరెడ్డి రామ్మోహనరావు. ఉపాధ్యక్షుడు సుబ్బయ్య చౌదరి ఎస్ రాజబాబు మురళీకృష్ణ. ఐలయ్య విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం. విష్ణు మొలకల బదరీనాథ్. రమణ రావు రవన్న నాగరాజు బైరు నరసింహారావు తోట నాగేశ్వరరావు అక్కయ్య రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బోడేపూడి పురంధర్ ఖమ్మం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా బాధ్యతల స్వీకరణ



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 28 (అక్షరంన్యూస్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిగా పనిచేస్తున్న డా. బోడేపూడి పురంధర్ ను డిప్యుటేషన్ పై ఖమ్మం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా ప్రభుత్వం నియమించింది. మంగళవారం డా. బోడేపూడి పురంధర్ ఖమ్మం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా బాధ్యతల స్వీకరణ అనంతరం మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని కలిశారు.

## జిల్లా రెవెన్యూ ఏ. పద్మశ్రీ.అధికారిణి గా బాధ్యతల స్వీకరణ ..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 28 (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లా రెవెన్యూ అధికారిణి గా బాధ్యతల స్వీకరణ అనంతరం మంగళవారం మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసి ఏ. పద్మశ్రీ.

## వాహనాలను నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు నిబంధనలను పాటించాలి..

**మైనర్లకు వాహనాల ఇవ్వద్దు...**
**మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా/ 28 (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా మాసో త్సవాల సందర్భంగా వైరా షైన్ హై స్కూల్ నందు రోడ్ సేఫ్టీ పై విద్యార్థులకు వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నిబంధనను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి వాహనదారుడు ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెంట్, కారు ఇతర ఫోర్ వీలర్ వాహనాల తోలేటప్పుడు సీట్ బెల్టు తప్పనిసరిగా ధరించాలని అన్నారు, 18 సంవత్సరాలు నిండని మైనర్లు వాహనాలను తోలొద్దని ,మేజర్లు మాత్రమే వాహనాలు తోనాలని లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలి, అదేవిధంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటించాలని అతివేగంగా వాహనాలు నడపకుండా ఉండాలని ఇది ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులకు వారి కుటుంబ సభ్యులకు వివరించాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ట్రైనీ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్.రవిచంద్ర, కానిస్టేబుల్ అశోక్ కుమార్,పాఠశాలనిర్వాహకులు పాల్గొన్నారు.

## గద్దర్‌పై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలకు ఖండన



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 28/ అక్షరం న్యూస్ :**
బీజేపీ భావజాలం, ఆపార్టీ నేతలకు అవార్డులు ఇవ్వాలని రూల్ ఏమైనా ఉందా? కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలను తెలంగాణ సమాజం క్షమించదు.గద్దర్ పై బండి సంజయ్ వ్యాఖ్యలు బాధ్యతారహితం.రాష్ట్రం నుంచి ఇద్దరిని కేంద్ర మంత్రులను చేస్తే ఉపయోగం ఏముంది తెలంగాణ కోసం పోరాడిన గద్దర్‌కు పద్మ అవార్డు ఇవ్వడాన్ని తప్పుబట్టే హక్కు బీజేపీకి లేదు. నక్సలైట్ భావజాలం ఉన్నవారికి టిక్కెట్లు ఇచ్చే మీరు,అవార్డులకు మాత్రం అనర్హులా చనిపోయినప్పుడు గద్దర్ గొప్పోడు అన్నడు మోదీ ఇప్పుడేమో గద్దర్ భావజాలమే అవార్డుకు అడ్డం అంటున్నడు బండి.ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని హెచ్చరిస్తున్నాం.

## భద్రాచలం ఏరియా ఆసుపత్రికి మోక్షం ఎప్పుడు....?

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జనవరి 28/ అక్షరం న్యూస్ :**
భద్రాచలం పరిసర ప్రాంతాల్లో ఎక్కడలేనటువంటి 200 పడకల సామర్థ్యం కలిగిన ఏరియా ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేకపోవడం చాలా బాధాకరం. అలాగే భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చాలా నెలలుగా సిబ్బంది కొరత కూడా ఉంది. అలాగే స్కానింగ్ మరియు ఎక్స్ రే లాంటి సదుపాయాలు పూర్తిస్థాయిలో అందరికీ అందకపోవడం. కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, ఆంకాలజీ డాక్టర్లు మరియు టెక్నీషియన్లు కూడా పూర్తిస్థాయిలో లేరు. స్థానిక ఎమ్మెల్యే, ఐటీడీఏ పీవో, డి ఎం హెచ్ ఓ మరియు హెల్త్ డైరెక్టర్లు విడతల వారీగా ఏరియా ఆసుపత్రిని సందర్శిస్తూనే ఉన్నారు. కానీ ఇప్పటికీ ఏరియా ఆసుపత్రిలోని అన్ని వైద్య సదుపాయాలకి కావాల్సినంత సిబ్బంది ని అమర్చలేకపోతున్నారు. అలాగే నాలుగు రాష్ట్రాల సరిహద్దు అయినటువంటి భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో అనునిత్యం రద్దీతో ఉంటుంది ఇటువంటి చోట పరిశుభ్రత అనేది చాలా ముఖ్యమైన విషయం. కానీ ఆసుపత్రిలో శానిటేషన్ సిబ్బంది పూర్తిస్థాయిలో పనిచేయకపోవడం సిబ్బంది కొరత ఉండటం వలన శుభ్రత అనేది కొన్ని వార్డులకు మాత్రమే ఉంటుంది. ఇదిలా ఉంటే ఆసుపత్రిలోని సిబ్బంది కూడా చాలా నిర్లక్ష్యం వహిస్తున్నారని గర్భిణీ స్త్రీ తాలూకు వ్యక్తులు కూడా చెప్తున్నారు. కొంతమంది కాంట్రాక్టు ఉద్యోగులు బయోమెట్రిక్ వేసి వెళ్ళిపోతున్నారు అని, అలాగే ఆసుపత్రిలో సీసీ కెమెరా పర్యవేక్షణ లోపం కూడా ఉందని దీనివలన ఆసుపత్రిలో అభద్రతాభావం పెరిగింది అలాగే రాత్రిపూట కొన్ని అసాంఘిక కార్యకలాపాలకు కూడా భద్రాచలం ఏరియా ఆసుపత్రి అడ్డగా మారింది. ఇదిలా ఉంటే ఆసుపత్రిలో ప్రస్తుతం పని చేసే డాక్టర్లకు వారి సొంత ప్రైవేటు ఆసుపత్రులు ఉన్నాయి. దీనివలన వారు పూర్తిస్థాయిలో ఏరియా ఆసుపత్రి మీద దృష్టి పెట్టడం లేదు. ఆసుపత్రి పగ్గాలు అంతా ఒక ప్రైవేటు ఆసుపత్రి యజమాని చేతుల పెట్టడం వలన ప్రభుత్వ ఆసుపత్రి యొక్క విలువ తగ్గుతుందని అలాగే నాణ్యమైన వైద్యం ప్రైవేటు ఆసుపత్రిలో చేసినట్టు భద్రాచలం ఆసుపత్రిలో ఎందుకు చేయలేకపోతున్నారు. స్థానిక ఎమ్మెల్యే కి ఒక ఆసుపత్రి ఉంది ఒక ఆసుపత్రి ఎలా ఉండాలి? ఎలా ఉండకూడదు అనేది ఒక డాక్టర్ గా ఆయనకు తెలుసు.. ఈ సమస్యకు వెనువెంటనే పరిష్కరణ చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారికి, జిల్లా మెడికల్ సంబంధిత అధికారులకు అలాగే తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కి జాతీయ మానవ హక్కుల సంఘం విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి, గుగులోత్ బాబు, పోడుతూరి ప్రేమ్ సాయి మరియు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు నక్క సాయిబాబు పాల్గొన్నారు.



# కొరిపల్లి శ్రీనివాస్ కు "డాక్టరేట్".. "వేద సంహిత మెమోరియల్ ట్రస్ట్"

## ద్వారా చేసిన సేవలకు "న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ" నుండి డాక్టరేట్ ప్రధానం..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 28 (అక్షరంన్యూస్)**

హైదరాబాద్లోని రవీంద్రభారతిలో సోమవారం సాయంత్రం డాక్టరేట్ ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. "వేద సంహిత మెమోరియల్ ట్రస్ట్" ద్వారా చేసిన సేవలకు గాను గుర్తింపునిచ్చి న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ ఫౌండర్ బిషప్ పాలంగి జోసెఫ్ వారి ద్వారా కొరిపల్లి శ్రీనివాస్ కు డాక్టరేట్ ను ప్రధానం చేసినారు. కొరిపల్లి శ్రీనివాస్ ఖమ్మం జిల్లా, కామేపల్లి మండలం, పాతలింగాల గ్రామానికి చెందిన కొరిపల్లి వెంకయ్య, వెంకటమ్మల 13వ సంతానంగా జన్మించారు. చదువుల నిమిత్తం ఖమ్మం వెళ్లి స్థిరపడి, జహీర్ పుర గుట్టలబజార్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. కొరిపల్లి శ్రీనివాస్ కు ముగ్గురు సంతానం. ఇద్దరు ఆడపిల్లలు ఒక బాబు. రెండవ సంతానం కూతురు వేద సంహిత ఐదు సంవత్సరాల క్రితం మరణించినారు. ప్రేమగా పెంచుకున్న కూతురు చనిపోవడంతో ఆమె పేరు మీద సహాయం చేయాలని "వేద సంహిత మెమోరియల్ ట్రస్ట్" ఏర్పాటుచేసి ఆ ట్రస్టు ద్వారా చేసిన సేవలకు గాను గుర్తింపునిచ్చి "న్యూలైఫ్ థియలాజికల్ యూనివర్సిటీ" నుండి "యూనివర్సిటీ ఫౌండర్ బిషప్ పాలంగి జోసెఫ్" ద్వారా కొరిపల్లి శ్రీనివాస్ కు డాక్టరేట్ ను ప్రధానం చేసినారు. డాక్టరేట్ ప్రధానం చేసిన బిషప్ పాలంగి జోసెఫ్ వారికి శ్రీనివాస్ దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... డాక్టరేట్ ప్రధానంతో మరింత సేవలు చేయుటకు బాధ్యతను పెంచిందన్నారు. కొరిపల్లి వెంకయ్య, వెంకటమ్మ, వేద సంహిత (కెవివివి) మెమోరియల్ ట్రస్టు ద్వారా వారి జ్ఞాపకార్థంగా సేవ చేయటం, తద్వారా మంచి గుర్తింపురావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానన్నారు.




# మొక్కజొన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ వైరా/ జనవరి 28 (అక్షరంన్యూస్)**

కొనిజర్ల మండలంలోని తనికెళ్ళ గ్రామంలో రైతుల మొక్కజొన్న పంటలను వ్యవసాయ అధికారులు మంగళవారం పరిశీలించారు. గ్రామంలోని రైతుల మొక్కజొన్న పంటలను డీఏవో పుల్లయ్య ఏ డి ఏ కరుణ శ్రీ మండల వ్యవసాయ అధికారి బాలాజీతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగారైతులు తీసుకోవలసిన పంట జాగ్రత్తలను వివరించారు.ప్రధానంగా ఎకరానికి 10 కిలోల చొప్పున పొడి ఇసుక మరియు సున్నం 9.1 నిష్పత్తిలో కలిపి మొక్కజొన్న సుదుల్లో వేసుకున్నచో ఇసుకరాపిడికి లార్వాలు చనిపోతాయని వారు తెలియజేశారు.ఎదిగిన లార్వాల నివారణకు ఇస్సపు ఎరా వాడాలని ఎకరానికి పది కిలోల తౌడు రెండు కిలోల బెల్లం తీసుకొని బెల్లమును 2.3 లీటర్ల నీటిలో కరిగించి తర్వాత తౌడులో కలిపి మిశ్రమాన్ని 24 గంటలు పులియనిచ్చి అరగంట ముందు ఈ మిశ్రమాన్ని 100 గ్రాముల తయోడికార్డ్ ముందును కలిపి ఇసుప్ప ఎర్రలను మొక్క సుడిల్లో వేసుకోవాలని చెప్పారు.ఎదిగిన లార్వాలను మనుషుల తో ఏరించి కిరోసిన్ డబ్బాల్లో వేసి చంపివేయాలని వారు తెలియజేశారు. పురుగు మందులు పిచాకారిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముందు ద్రావణం మొక్క సుడిల్లో పడినట్లుగా సాయంకాలం వేళలో పిసికారి చేయాలని అవసరమైన చోట పైన చెప్పిన మందులను మార్చుతూ 15 రోజులు ఎవరిదో రెండుసార్లు పిసికారి చేయాలన్నారు.పంట కాలంలో రెండు లేక మూడు సార్లు మాత్రమే క్రిమిసాహారిక మందులను వాడాలని ముఖ్యంగా ముఖం ముక్కు నోరు కళ్ళు మరియు చేతులపై పురుగుమందు పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని వారు తెలియజేశారు.ముఖ్యంగా తీపి కండే రకాలను ముందు పిచికారి చేసిన 15 రోజుల వరకు తెంపకూడదని గ్రామంలోని రైతులకు తదితర అంశాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు పట్ల సూచనలు చేశారు వ్యవసాయ అధికారులు.వారితోపాటు ఏడిఏ ఆఫీస్ టెక్నికల్ ఎంఏఓ అనిల్ రైతులు ఆకుతోట శంకరరావు షేక్ హుస్సేన్ చల్లా శ్రీను బానోతు రామయ్య గుమ్మడిల్లి సైదారావు తదితరులు ఉన్నారు.తొలుత తనికెళ్ళ గ్రామంలోని రైతు వేదిక వద్ద రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్లో అపరాలు సాగు మరియు వ్యవసాయ మౌలిక వనరుల నిధి రైతులతో నేరుగా జరిగే వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రైతులందరూ ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం ప్రోగ్రాం లో పాల్గొని మీకు వ్యవసాయం మీద ఉన్న అపోహలను ప్రతి రైతు ప్రతి మంగళవారం తనికెళ్ళ రైతు వేదిక వద్దకు వచ్చి మీఅపోహలను నివృత్తి చేసుకోవాలని డీఈవో పుల్లయ్య తెలియజేశారు.



# త్రిష అంటేనే విజయం..

### పేరుకు తగ్గట్టే ఆటలో రాణింపు..

### అండర్ -19 మహిళా క్రికెట్ వరల్డ్ కప్ పోటీల్లో రాణిస్తున్న గొంగడి త్రిషకు మంత్రి పొంగులేటి అభినందన..

### ప్రపంచం గర్వించస్థాయికి ఎదగాలని ఆకాంక్ష..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 28 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : త్రిష అంటేనే అచ్చమైన తెలుగులో విజయమని అర్థమని ఆ పేరుకు తగ్గట్టే అంతర్జాతీయ మహిళా క్రికెట్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన గొంగడి త్రిష రాణిస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మలేషియాలో జరుగుతున్న అండర్-19 మహిళా క్రికెట్ వరల్డ్ కప్ పోటీలకు ఎంపికై తొలి మ్యాచ్ లోనే అద్భుతమైన ప్రదర్శన చేసిందని పేర్కొన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికే కాకుండా భారతదేశానికి కూడా గర్వకారణమని తెలిపారు. అటు బ్యాటింగ్ ఇటు బౌలింగ్ లోనూ రాణించి ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచిందని కొనియాడారు. ఇంకా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రధాన మహిళా క్రికెట్ జట్టుకు ఎంపిక అవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.



# కుష్టు వ్యాధి లెప్రసి నిర్మూలన కోసం ప్రతిజ్ఞ



**పెద్దపల్లి టౌన్ జనవరి 28 అక్షరం న్యూస్**

పెద్దపల్లి సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో కుష్టు వ్యాధి నిర్మూలన లక్ష్యంగా స్పర్శ్ లెప్రసి అవేర్నెస్ క్యాంపెయిన్ స్లాక్ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్నా ప్రసన్న కుమారి ప్రారంభించారు ఈ సమావేశంలో మాట్లాడుతూ లెప్రసీ వ్యాధి మైక్రో బాక్టీరియాలేప్రీ అనే సూక్ష్మక్రిముల ద్వారా సంక్రమించే వ్యాధి వ్యాధిగ్రస్తులకు శరీరం పాలిపోయి రాగి రంగు మచ్చలు స్పర్శ లేకపోవడం పాదాలు చేతివేళు తిమ్మి ర్లు వంటి లక్షణాలుంటాయన్నారు బహుళ ఔషధ చికిత్స ద్వారా వ్యాధిని అరికట్టువచ్చున్నారు అనంతరం కుష్టు వ్యాధి నిర్మూలన కోసం ప్రతిజ్ఞను చేయించారు ఈ స్పర్శ్ లెప్రసి అవేర్నెస్ క్యాంపెయిన్ స్లాక్ 30 జనవరి నుండి 13 ఫిబ్రవరి వరకు నిర్వహించబడుతుంది కుష్టు వ్యాధి నివారణ పక్షోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలలో సమావేశాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలి అని అన్నారు జనవరి 30 వ తేదీన మహాత్మా గాంధీ వర్ధంతి రోజున అన్ని గ్రామ పంచాయితీ లలో ప్రతిజ్ఞ చేయించి అవగాహన కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి మన జిల్లాను లెప్రసి రహిత జిల్లాగా మార్చాలి అన్నారు. ఈ కార్యక్రమంలో లెప్రసి ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.వి.సుధాకర్ రెడ్డి ఇతర ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీరాములు డాక్టర్ రాజమౌళి జిల్లాలోని అన్నిప్రాథమిక కేంద్రాలలో ఉన్నటువంటి వైద్యాధికారులు మరియు డిపిఎంఓలు రమేష్ దేవిసింగ్ పాల్గొన్నారు

# జీతాలు లేక పస్తులతో అర్చకులు

### -డిడిఎన్ఎస్ జోగులాంబ గద్వాల జిల్లా ధూపదీప నైవేద్య అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి28/అక్షరం న్యూస్:-**

మండలం పరిధిలోగద్వాల జిల్లా అయిజ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి డిడిఎన్ఎస్ జోగులాంబ గద్వాల జిల్లా ధూపదీప నైవేద్య అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి గడిచిన కొన్ని నెలల నుండి వేతనములు లేక ఇబ్బందులకు గురవుతున్న అర్చకులకు రాష్ట్ర సలహాదారు హర్కర వేణుగోపాలరావు కమిషనర్ శ్రీధర్ సహాయ సహకారంతో రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ కార్యదర్శులు అన్న ప్రసాద్ వెంకటాచార్యులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు రవి మహేష్ లక్ష్మీకాంత్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు సహాయ సహకారంతో వారి కృషి ఫలితంగా నేడు రెండు నెలల జీతాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 6748 అర్చక కుటుంబాలలో ఆనందం వెల్లి వెలసింది ఈ సందర్భంగా పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా చక్రవర్తి చార్యులు ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో అర్చకులకు చాలీ చాలని జీతాలతో కొట్టుమిట్టాడుతున్న సందర్భంలో ప్రతి అర్చకుడు కూడా 25 వేల రూపాయలు జీతాన్ని ఇచ్చే విధంగా అమలయ్యే విధంగా రేవంత్ రెడ్డి గారి సహకరించి అర్చకులకు చేయూతని అందించాలని ప్రభుత్వాన్ని రాష్ట్ర సంఘం తరపున చక్రవర్తి చార్యులు డిమాండ్ చేస్తున్నారు



# అలజడులు లేకుండా సజావుగా జాతర జరుపుకోవాలి

### -శాంతినగర్ సిఐ టాటా బాబు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి28/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోఉత్తనూర్,టిటిదొడ్డి గ్రామస్తులతో సమావేశం నిర్వహించి అనంతరం అయిజ మండలంలో ఉత్తనూర్ మరియు టిటి దొడ్డి గ్రామంలో జరిగే జాతర సందర్భంగా ఆయాయ గ్రామలలో ఆలయ కమిటీ సభ్యులకు జారతలో ఎలాంటి సంఘనలు జరగకుండగా చూసుకోవాలని తగు జాగ్రత్తలు తీసుకొని జాతరను సజావుగా కొనసాగించాలనిశాంతినగర్ సిఐ టాటా బాబుఆలయ కమిటీ సభ్యులకు క్లుప్తంగా సూచించారు. అనంతరం జాతర లో మా పోలీస్ వారి బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తాం కావున ఆలయ కమిటీ సభ్యులందరూ కూడా సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులకు సిఐ సూచించారు. ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్స్ శ్రీనివాస్ చారి, జయన్న,ఆంజనేయులు,కానిస్టేబుల్స్, వైకుంఠ,రవి,ఆకాష్, ఉత్తనూర్, మరియు టిటి దొడ్డి గ్రామస్తులు ఉన్నారు.

# మల్లికార్జున స్వామి దేవాలయానికి ప్రహరీగోడను నిర్మించిన దాత...



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ 28 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం పాత మిట్టపల్లి గ్రామంలో అతి పురాతనమైన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం ఆలయ ప్రాంగణం చుట్టూ ప్రహరీ గోడను హైదరాబాదు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఆస్పిరియాలిటీ అవతార్ సంస్థ అధినేత బోనం ప్రేమ కుమార్- అనిత దంపతుల వారి కుమారుడు జై కీర్తనల 6,00,116/- రూపాయల విరాళంతో ఆలయ కమిటీ చైర్మన్ చిత్తులూరు నరసింహారావు ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి ఆలయం కు ప్రహరీ గోడను నిర్మించినారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు దాతలకు , ధన్యవాదాలు తెలిపి తీర్థప్రసాదాలను అందించారు..

# మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం పద్మశ్రీ రావడం పట్ల హర్షం

### ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘ నాయకులు



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 28 (అక్షరం న్యూస్):**

ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘ నాయకుల ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ సెంటర్ లో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, ఆరోగ్యశ్రీ, వృద్ధులు, వితంతు, వికలాంగుల పెన్షన్లు పెంచేందుకు మందకృష్ణ చేసిన కృషిని కొనియాడారు. ఆయన చేసిన 30 ఏండ్ల కృషికి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు, నాయకులు రేణికుంట్ల బిక్షపతి, మాట్ల వెంకటస్వామి, మాడుగుల అశోక్, మాడుగుల తిరుపతి, బొల్లంపల్లి రమేష్, సదానందం, సురేష్, స్వామి, రాజ్ కుమార్, రవి, కొమురయ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# భీమదేవరపల్లిలో సీఆర్పీల సర్వే



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 28(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఓఎస్సీ సర్వే నిర్వహించారు. భీమదేవరపల్లి కేంద్రంలో ఎంఈఓ సునీత రాణి ఆదేశాల మేరకు ఇప్పటి వరకు బడిలో నమోదు కాని పిల్లల కోసం ఓ ఎస్ సి సర్వేను నిర్వహించారు. సర్వేలో నలుగురు పిల్లల్ని గుర్తించి సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లు వారు తెలిపారు. మండలంలో బడి బయట ఉన్నటువంటి పిల్లల సమాచారం తమకి తెలియజేయాలని, 6 నుంచి 14 సంవత్సరాల వయసు గల పిల్లలు తప్పకుండా విద్యాభ్యాసం చేస్తూ ఉండాలన్నారు. ఈ సర్వేలో కాంప్లెక్స్ హెచ్ఎం ప్రభాకర్, సీఆర్పీలు మాడుగుల హిమాసాగర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# పోలీసుల దురుసు ప్రవర్తన పై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అగ్రహం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో అభిప్రాయాలు తెలపడం కోసం వచ్చిన వారిపట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తిస్తూ వెళ్లకుండా అడ్డుకోవడం పట్ల రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ పోలీసుల తీరును తీవ్రంగా వ్యతిరేకించారు. మంగళవారం ఉదయం ఎన్ టి పి సి జడ్పీహెచ్ ఎస్ హైస్కూల్ మైదానంలో తెలంగాణ ప్రాజెక్ట్ రెండవ దశ ఏర్పాటు కోసం చేపట్టిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కు వచ్చిన వారిని గేట్ల వద్ద తనిఖీలు చేస్తూ వేధింపులకు గురి చేశారని అన్నారు, ప్రజాభిప్రాయ సేకరణలో రాతపూర్వకంగా దరఖాస్తులు తీసుకువస్తున్న వారిని అక్కడి నుండి లోపలికి వెళ్లకుండా తిరిగి పంపించారని అన్నారు ఇదేం ప్రజాభిప్రాయ సేకరణ అంటూ అభిప్రాయ సేకరణకు అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకువెళ్లి పోలీసులపై చర్యలు తీసుకోవాలని అన్నారు అంతేకాక తాను కూడా ప్రజాభిప్రాయ సేకరణకు వస్తుంటే పోలీస్ అధికారులు తమ కారును కూడా రానివ్వకుండా అడ్డుకున్నారని అన్నారు , మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ ప్రజా అభిప్రాయ సేకరణ కోసం వేదిక వద్దకు వస్తుండగానే గేటు వద్దనే పోలీసులు అదుపులో తీసుకొని జైపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు ,ఇదిలా ఉండగా గేట్ల వద్ద పోలీసులు భారీ భద్రత పేరిట గేట్ల నుండి వచ్చే వారి వద్ద చేతిలో గాని జేబులో గాని చిన్న కాగితం ఉన్న తీసి పంపించారు, సభా వేదిక వద్ద జర్నలిస్టులను ఫోటోగ్రాఫర్లను, వీడియో గ్రాఫర్లను కూడా అడ్డుకుంటూ దురుసుగా ప్రవర్తించడం పట్ల జర్నలిస్టులు కొద్దిసేపు నిరసన తెలిపారు. వేదిక ముందు బైఠాయించారు. అదే విధంగా ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా టిఆర్ఎస్ , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ , సిఐటియు నాయకులతో పాటు వివిధ సంఘాల నాయకులను మంగళవారం తెల్లవారుజామున అదుపులో తీసుకొని జైపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు .



# మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ ప్రకటించడం హర్షణీయం

## – తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్

**పెద్దపల్లి టౌన్ జనవరి 28 అక్షరం న్యూస్**

ఎంఆర్పిఎస్ వ్యవస్థాఫక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు భారత ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడం పట్ల తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్ హర్షం వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల పాటు అణగారిన జాతుల కోసం అలుపెరగని పోరాటంలో తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా దేశంలోని అనేక రాష్ట్రాలలో మాదిగల ఎబిసిడి వర్గీకరణే ధ్యేయంగా ఏర్పాటు చేసిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పిఎస్) 1994లో స్థాపించి, మహబూబ్ నగర్ జిల్లా ఈదుముడి గ్రామం మీదుగా మొదలుపెట్టి మాదిగలకు జరుగుతున్న అన్యాయంపై, అదేవిధంగా ఉమ్మడి రాష్ట్రాలలో నాటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో నిరుపేదలకు గుండె ఆపరేషన్ చేసుకునేందుకు చిల్లిగవ్వలేని పేద ప్రజలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రెండు లక్షల రూపాయలు ఇచ్చేలా మంద కృష్ణ మాదిగ అనేక ఉద్యమాలు చేపట్టారని అన్నారు. అదేవిధంగా అన్ని వర్గాల జాతుల కొరకు, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్ అమలయ్యేలా అనేక ఉద్యమాలు చేసి డిమాండ్ల సాధనకు అమలయ్యేలా కృషి చేశారని, దేశంలో చట్టసభల్లో మాదిగలకు విద్య, ఉద్యోగాలలో చోటు లేకపోవడంపై, మాదిగలు ఎదుర్కొంటున్న అంతరాలను వివరించి ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు, మరి ఎందరో ప్రధాన మంత్రులను ఒప్పించిన ఘనత మందకృష్ణ మాదిగకే దక్కిందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల ఉద్యమాలకు సైతం పురుడు పోసిన మహానాయకుడు మందకృష్ణ మాదిగని కొనియాడారు. అంతేకాకుండా మందకృష్ణ



మాదిగ పోరాటాలకు అనేక ప్రభుత్వాలు తలొగ్గి రాష్ట్రం లోనే కాకుండా కేంద్రంలో కూడా తనకు ఎన్నో పదవులు కట్టబెట్టేందుకు ప్రయత్నించినప్పటికీ ఆ పదవులను లెక్కచేయకుండా జాతి మేలు కోసమే చూసిన మొట్టమొదటి వ్యక్తి మందకృష్ణ మాదిగని అన్నారు. ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం హర్షణీయమని ఆయన పేర్కొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్

## బేషరతుగా క్షమాపణ చెప్పాలి...

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్..

### జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి. కిరణ్ కుమార్.

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ జనవరి 28 (అక్షరంన్యూస్)**







ఇందిరాగాంధీ పై, తెలంగాణ పాటల గొంతుక విచ్చి ప్రజా నౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , ఖమ్మం జిల్లా యువజనకాంగ్రెస్ నాయకులు కటికి కిరణ్ కుమార్ మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పై , ప్రజా నౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బేషరతుగా యావత్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో బండి సంజయ్ ని తెలంగాణ ప్రజానికం క్షమించదని కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ బాధ్యత తో మాట్లాడాలని హితవు పలికారు. ఇప్పటికైనా బండి సంజయ్ తన తప్పును తెలుసుకొని క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో బండి సంజయ్ ను తెలంగాణలో తిరగకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.

# ఘనంగా డాక్టర్ కాపా మురళీకృష్ణ చంద్రకళ వివాహ వార్షికోత్సవ వేడుకలు..

## – వికలాంగుడికి ఆర్థిక సహాయం...






**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి . వైరా/ 28 (అక్షరంన్యూస్)**

వైరా కు చెందిన ఎస్కే అబ్రహం నిరుపేద వికలాంగుడికి గ్రేట్ విజన్ క్లబ్ వైరా లయన్స్ క్లబ్ వైరా సంయుక్త ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ పీఎంజేఎఫ్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చంద్రకళ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా 5000 రూపాయలను మురళీకృష్ణ హాస్పిటల్ లో అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాపమురళీకృష్ణ మాట్లాడుతూ క్లబ్బుల సంయుక్త ఆధ్వర్యంలో మా పెళ్లి రోజు వేడుకలు జరుపుకోవడం మా దంపతులకు ఆనందంగా ఉందని అన్నారు జీఎస్టీ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు వరలక్ష్మి దంపతులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంత ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందిస్తు లయన్స్ క్లబ్బుల ద్వారా ఎంతోమంది అండగా ఉంటూ సేవలందిస్తున్న మీ దంపతుల సేవలు ప్రజలు మరువలేరని అన్నారు ఇంకా మరెన్నో మీ అత్యున్నత సేవలు అందించాలని వారన్నారు అన్యోన్యమైన మీ దాంపత్యం ఇలాగే కొనసాగాలని వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మీ దంపతులకు మీ కుటుంబానికి అండగా ఉండాలని అన్నారు. అనంతరం రెండు క్లబ్బుల అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ చింతలపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేదలను నిరుపేదలను వికలాంగులను ఆదుకుంటూ పేద విద్యార్థులను పై చదువులకు ఆర్థికంగా సహాయపడుతూ గత 18 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నారని ఆ భగవంతుడి ఆశీస్సులతో మీ దంపతులు ఇంకా అనేక సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి మురళీకృష్ణ దంపతులను ఘనంగా సన్మానించారు క్లబ్ సభ్యులందరూ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మా పెళ్లి రోజు పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి మురళీకృష్ణ దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లయన్ లగడపాటి ప్రభాకర్ రావు క్లబ్బు సెక్రెటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ గ్రేట విజన్ క్లబ్ సెక్రటరీ జాల పుల్లారావు జాల మహాలక్ష్మి మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు క్లబ్బుల సభ్యులు రాయపూడి వెంకటేష్ పోలా శ్రీనివాసరావు గంగవరపు కిషన్ రాయి మురళీకృష్ణ హాస్పిటల్ సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ నేరేడుచర్ల పరిధిలో నూతన చెక్ పోస్ట్ ప్రారంభోత్సవం...



**సూర్యాపేట/ నేరేడుచర్ల/ జనవరి 28 (అక్షరం న్యూస్):-**



వ్యవసాయ మార్కెట్ కమిటీ నేరేడుచర్ల పరిధిలోగల చిల్లేపల్లి కంటైనర్ చెక్పోస్ట్ ను మార్కెట్ కమిటీ మంగళవారం నేరేడుచర్ల పాలకవర్గ చైర్పర్సన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావుచేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమములో పాలకవర్గ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి పాలకవర్గగౌరవ సభ్యులు మచ్చ శ్రీను, అని రెడ్డి మధుసూదన్ రెడ్డి, దండ సంజీవరెడ్డి, యలం చెర్వు బాల రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ నేరేడుచర్ల కార్యదర్శి సన్నీ సూపర్వైజర్ ఎండి సమియుద్దిన్ మరియు మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పేదింటి బిడ్డకు వాసవి వనిత క్లబ్బుల ఆర్థిక సహాయం...



**సూర్యాపేట/నేరేడుచర్ల/ జనవరి 28 (అక్షరం న్యూస్):-**

నేరేడుచర్ల కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కందిబండ షబీనా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆమె కూతురు కందిబండ సాన్విత ఉజ్వల భవిష్యత్తు కోసం స్థానిక వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు.సాన్విత భవిష్యత్తు అవసరాల వినియోగం కోసం స్థానిక పోస్ట్ ఆఫీస్ లో సుకన్య సమృద్ధి యోజన పథకంలో డిపాజిట్ చేసి పాస్ పుస్తకాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, డిస్టిక్ పి ఆర్ ఓ గరిణె అరుణకుమారి, డిస్ట్రిక్ట్ ఆరోగ్య శిబిరాల ఇంచార్జ్ రాచకొండ శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ అమ్మకు గౌరవం ఇంచార్జ్ కందిబండ శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ గెల్లీ లక్ష్మీనరసింహారావు ,వాసవి క్లబ్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అయిత సుమంత్, వనిత క్లబ్ అధ్యక్షురాలు చెరుకు కవిత, మాజీ అధ్యక్షులు గొళ్ల సుధాకర్, పాల్వాయి కృష్ణమూర్తి, ఊటుకూరి నటరాజ్, గుండా సత్యనారాయణ, మాశెట్టి సైదయ్య, గజ్జల కోటేశ్వరరావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, జూలూరు అశోక్, గరిణె లక్ష్మీనారాయణ ప్రసాద్, కందిబండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర మంత్రి బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి... తల్లాడ మండల యూత్ కాంగ్రెస్

## ఉపాధ్యక్షులు వారాల అజయ్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ/ 28 (అక్షరంన్యూస్)**



సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని తల్లాడ లో తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ పై, తెలంగాణ పాటల గొంతుక ప్రజా నౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది... ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పై మరియు ప్రజా నౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బేషరతుగా యావత్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో బండి సంజయ్ ని తెలంగాణ ప్రజానికం క్షమించదని కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ బాధ్యత తో మాట్లాడాలని హితవు పలికారు. ఇప్పటికైనా బండి సంజయ్ తన తప్పును తెలుసుకొని క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో బండి సంజయ్ ను తెలంగాణలో తిరగకుండా యువజన కాంగ్రెస్ నాయకులు ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.

# పేదలకు మెరుగైన వైద్యం కోసం హెల్త్ క్యాంపు ఏర్పాటు

## చలికాలంలో వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన



**పెద్దపల్లి టౌన్ జనవరి 28 అక్షరం న్యూస్**

పేదలకు మధ్యతరగతి కుటుంబాల వారికి మెరుగైన వైద్యం అందించడానికి చందపల్లి బస్తీ దవఖానా వారి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశామని అన్నారు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వరూప్ కిరణ్, చందపల్లి బస్తి దావఖానా వారు పెద్దమ్మనగర్ 17వ వార్డు వినాయక మండపంలో మంగళవారం రోజున హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ప్రజల వద్ద నుండి రక్త నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేస్తామని తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ స్వరూప్ కిరణ్ మాట్లాడుతూ ప్రజలకు చలికాలంలో వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు ఆస్తమా దగ్గు ఉన్నవారికి రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు రక్త పరీక్షల నమూనాను బట్టి చందపల్లి బస్తీ దవఖానాలో మందులు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు ప్రజలు రోగం వచ్చిన తరువాత దవఖానాల చుట్టూ తిరిగేకన్నా అనారోగ్యం పాలుకాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు చందపల్లి బస్తీ దవఖాన యొక్క ఆరోగ్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది మరియు ఏఎన్ఎం ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# సౌర విద్యుత్ యూనిట్ ఏర్పాటుకు స్థలాల పరిశీలన

## .. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి -28 అక్షరం న్యూస్**

మహిళా సంఘాల ద్వారా సౌర విద్యుత్ యూనిట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలించడం జరిగిందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని తెలిపారు.మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని మంథని మండలంలోని ఎక్లాస్పూర్, సిరిపురం, గుంజపడుగు గ్రామాలలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు అనువైన ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా లిజిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని మాట్లాడుతూ,లి లిప్రధాన మంత్రి కిసాన్ ఉర్జా సురక్ష ఏవం ఉత్తన్ మహాభియాన్లి స్కీమ్ లో మహిళల ఆర్థిక స్థితి పెంపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ కింద ప్రతి జిల్లాకు 2 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను మహిళా సంఘాల ద్వారా డిఆర్డిఏ, టిజిరెడ్-కో టిజి ట్రాన్స్కో భాగస్వామ్యం తో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా ఈరోజు గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మంథని మండలంలోని ఎక్లాస్పూర్, సిరిపురం గుంజపడుగు గ్రామాలలో ప్రభుత్వ భూములు పరిశీలించమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ, రెవెన్యూ , రెడ్ కో, ట్రాన్స్ కో డిఆర్డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు క్రీడా సామాగ్రి బహుకరణ...




**సూర్యాపేట/ నేరేడుచర్ల/జనవరి 28 (అక్షరం న్యూస్):-**

పి ఎం జె ఎఫ్ లయన్ రేపాల మదన్మోహన్ సౌజన్యంతో రూ 10,000/ లు విలువ కలిగిన క్రీడా సామాగ్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్లకు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షతన జరిగిన ఇట్టి కార్యక్రమంలో మదన్ మోహన్ మాట్లాడుతూ విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరారు కార్యక్రమంలో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి మాజీ అధ్యక్షుడు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి లయన్ కంభంపాటి కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి సభ్యులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి సరికొప్పుల నాగేశ్వరరావు ఉపాధ్యాయులు ఎం సైదులు రషీద్ ఖాన్ కొణతం వెంకటరెడ్డి ఎడవల్లి జానయ్య నెమ్మది వెంకటేశ్వర్లు పిడి ఎం యాదగిరి కురివెళ్ల శ్రీనివాసరావు మాధవి అన్నపూర్ణ భానుమతి నాగమణి తదితరులు పాల్గొన్నారు

# వరి పైరుకు చలి గండం -వ్యవసాయ అధికారుల పరిశీలన



**సూర్యాపేట/ నేరేడుచర్ల/జనవరి 28 (అక్షరం న్యూస్):-**



నేరేడుచర్ల మండలం పెంచికలదిన్నె గ్రామంలో వరి పొలాలని వ్యవసాయ అధికారులు మంగళవారం పరిశీలించడం జరిగినది. చిట్టి రకాలను సాగు చేస్తున్న రైతుల పొలాలలో తల్లి కర్రలు, పిల్ల కర్రలు ఈనడం జరుగుతుందని రైతులు సమస్యను తెలియజేశారు. ఎక్కడెక్కడ అయితే సమస్య ఉన్నదో ఆ పొలాలని పరిశీలించడం జరిగినది.సమస్య అధికంగా 110 నుంచి 120 రోజుల పంట కాలం గల వరి పైరు సాగు చేస్తున్నవారు, నవంబర్ నెలలో విత్తనం వేసుకున్న వారికి చలి కారణంగా ఈ సమస్య అధికంగా ఉన్నది. తక్కువ పంట కాలం గల వరి పైరు చలికి తట్టుకునే స్వభావం ఉండని కారణంగా తల్లి కర్రలు ఈనడ%శీ% వల్ల ఈ సమస్య వస్తున్నది. సరైన పోషకాలను పిచికారి చేయడం వలన ఈ సమస్యని కొంతవరకు అధిగమించవచ్చు. చలి తగ్గి ఎండ మంచిగా ఉన్నట్లయితే పొలాలు తొందరగా రికవరీ అయ్యే అవకాశం ఉన్నది. ఇంకా వేరే ఏమైనా సమస్య ఉందా అనేది తెలవడం కొరకు ఉన్నత అధికారులకు నివేదిక పంపడం జరిగినది.

## యూపిఎస్ విధానం పై నిరసన తెలిపిన -అయిజ వ్యవసాయ శాఖ ఉద్యోగస్తులు



**గద్వాల్ జిల్లా/అయిజ మండల/జనవరి28/అక్షరం న్యూస్:-**
మండల కేంద్రంలో వ్యవసాయ ఉద్యోగస్తులు యూపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ప్రతులను కాల్చివేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి కే జనార్ధన్,వ్యవసాయ విస్తరణ అఅధికారులు లోకరాజు,యువరాజు, అనిల్, జయన్న అరవింద్, స్వాతి, విజయ్, పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

**-అయిజ ఏఓ జనార్ధన్**

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి28/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోయూపీఎస్ సీపీఎస్ విధానాలు రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని అయిజ మండల వ్యవసాయ అధికారి జనార్ధన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రైతు వేదిక ఎదుట ఏఈఓలతో కలిసి యూపీఎస్ విధానం వద్దు అంటూ ప్లకార్డులు ప్రదర్శించి నిరసన చేశారు. యూపీఎస్ విధానం వల్ల ఉద్యోగులు తీవ్ర ఇబ్బందికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు లోకరాజు యువరాజు,జయన్న,స్వాతి, అరవింద్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఔట్ అఫ్ బాక్స్ లో ఆలోచించాలి.

## మోటివేషనల్ స్పీకర్ మేడికొండ వెంకటేష్.



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి28/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలో-విద్యార్థులు నిరంతరం ఔట్ అఫ్ బాక్స్ లో ఆలోచిస్తే ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంది. అనంతరం మంగళవారం వడ్డేపల్లి మండలం, శాంతినగర్ లోని ఎల్ఎన్ఆర్ ఇంటర్%డ%డిగ్రీ -బిఈడి కాలేజీ విద్యార్థులకు ప్రేరణా తరగతులు నిర్వహించటం జరిగింది.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గద్వాల జిల్లా ఉపాధ్యక్షుడు యండి తాహెర్ ఆహ్వానం మేరకు నిర్వహించిన ఈ తరగతుల్లో సమస్యలకు పరిష్కారం కోసం ఒక పరిధి లోపలే కట్టిపడేసే ఆలోచనలతో కాకుండా,పరిధి దాటి ఆలోచిస్తే పరిష్కారం దొరికే అవకాశం ఉంది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రకాష్ రెడ్డితో పాటు, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్షిక పరీక్షలు ప్రారంభం ప్రిన్సిపాల్ పాండురంగ్



**మద్నూర్ /జనవరి 29(అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షిక పరీక్షలు ప్రారంభం కావడం జరుగుతుందని ప్రిన్సిపాల్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. 2025 వార్షిక పరీక్షల భాగంగా మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తేది జనవరి 30 న పర్యావరణ విద్య అంశం పై పరీక్ష నిర్వహించడం జరుగుతుందని. జనవరి 31 న ఇంగ్లిష్ ప్రాక్టీకల్ పరీక్ష ఉంటదని తెలిపారు. ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు తేది పిబ్రవరి 1 న ఇంగ్లిష్ ప్రాక్టీకల్ పరీక్ష ఉంటదని తెలిపారు. పరీక్ష పీజులు కట్టిన ప్రతి విద్యార్థి విద్యార్థినియులు తప్పకుండ వార్షిక పరీక్షలకు పాల్గొనాలని కోరారు. పరీక్షలు విద్యార్థులు ప్రశాంతంగా రాయాలని తెలిపారు. ఎలాంటి భయం సందేహం లేకుండా పరీక్షలు రాయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగ్ తెలిపారు.

## రాజయ్య.. నోరు అదుపులో పెట్టుకోవాలి..



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 28:**
నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా అవిశ్రాంతిగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఇష్టానికి ఆరోపణలు చేయడం గర్హనీయమని,ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోవాలని మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పుల్ల విక్రంగౌడ్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని బానాజీపేటలో ఆయన యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడారు. తాటికొండ రాజయ్య ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అంతా అవినీతిమయమని.. చివరకు ఆ పార్టీ కార్యకర్తలకు ఇచ్చిన పనులకు కమీషన్లు దండుకున్నాడని.. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ వంటి పదవులకు రేట్లు నిర్ణయించి అమ్ముకున్న నీచ చరిత్ర రాజయ్యది అని ఆరోపించారు. ఆకారణంగా ఆరోపణలు చేస్తే గ్రామాల్లో తిరగనివ్వబోమని హెచ్చరించారు. నిరంతరం అభివృద్ధి కోసం పని చేస్తున్న ఎమ్మెల్యేపై బీఆర్ఎస్ నాయకులు విమర్శలు మానుకోవాలని ఆయన అన్నారు కార్యక్రమంలో కన్న దుర్గ ప్రసాద్, రాపాక విజయ్, దయాకర్, చాట్ల దుర్గాప్రసాద్, మనోహర్ పాల్గొన్నారు.

# ఎన్టిపిసి ప్రభావిత గ్రామాలను అభివృద్ధి చేయాలి -ఎమ్మెల్యే మక్కాన్సింగ్

**తెలంగాణ ప్రాజెక్టు మూడు యూనిట్ల నిర్మాణ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 28**
**పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఎన్టీపీసీ ప్రభావిత గ్రామాలు అయినటువంటి కాశి పల్లి ,మాతంగి కాలనీ,ఎలుకలపల్లి , లక్ష్మీపురం, ఎలకలపల్లి గేట్, గుంటూరుపల్లి, కాశిపెల్లి, కుందనపల్లి, మల్లెలపల్లి, రాజాపురం, మేడిపల్లి, అన్నపూర్ణ కాలనీ, చల్లపల్లి, దుర్గా పల్లి, గోలి వాడ, మల్కాపురం, వీర్లపల్లి, రానాపురం, కన్నాల, బాబుల నాయక్ తండ, జంగాలపల్లి, మొదలగు గ్రామాల ప్రజలు ఎన్టీపీసీ వలన అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఆయా గ్రామాల ప్రజల శ్రేయస్సు కోసం, వారి ఆరోగ్యం కోసం అదేవిధంగా ఆయా గ్రామాల అభివృద్ధికి అవసరమైన సౌకర్యాల కల్పన గురించి ఎమ్మెల్యే మక్కన్ సింగ్ అధికారులకు ఆయా గ్రామాల ప్రజలతో కలిసి తమ అభిప్రాయాలను వెల్లడించారు లిజిల్లాలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ లబ్బర్ స్టాంప్ గా వ్యవహరిస్తుంది ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారులి లిప్రభావిత ప్రాంతాల అభివృద్ధిని ఎన్టిపిసి యజమాన్యం విస్మరిస్తుందని అన్నారు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ లిస్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు ప్రాధాన్యత కల్పించాలి . లికాంట్రాక్ట్ కార్మికుల నియామకాల విషయంలో అవినీతి జరుగుతుంది కలెక్టర్ గారి ద్వారా ఉద్యోగ నియామకాలు చేపట్టాలి. నీరు నిధులు నియమాకాల విషయంలో ఎన్టిపిసి యజమాన్యం పారదర్శకంగా వ్యవహరించాలన్నారు ఎన్టిపిసి అధికారులు ప్రజల పట్ల మర్యాదగా వివరించాలని లేదంటే ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవు అనేసి హెచ్చరించారు రోడ్లు చెరువులు పట్టణ అభివృద్ధి పనులు సి ఎస్ ఆర్ నిధులు ఖర్చు చేయాలన్నారు. ఎమ్మార్వో కార్యాలయం నుండి కమిషనర్ ఆఫ్ పోలీసు కార్యాలయం వరకు అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్లను పూర్తి చేయాలి ఎమ్మార్వో కార్యాలయం నుండి ఎన్టీపీసీ పీ టి ఎస మెయిన్ గేట్ వరకు నిరుపయోగంగా ఉన్న 8 హై టెన్షన్ టవర్లును తొలగించాలి. పోలీస్ కమిషనర్ కార్యాలయం మరియు సోలార్ ప్లాంట్ మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో ఒక్క అధునాతన స్టేడియం స్థానిక ప్రజల ఉపయోగార్థం నిర్మించాలి.

గోదావరిఖని మరియు గోలివడా సమ్మక్కా జాతర జరిగే అభివృద్ధి చేసి దేవాదాయ శాఖకు అప్పగించాలి. ఎన్టీపీసీ పోలీసు స్టేషన్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ మధ్యలో పెట్రోల్ బాంక్ నిర్మాణం కోసం 100 %వీ ౹% 100 ఎం స్థలాన్ని కేటాయించాలి. ఎన్టీపీసీ ప్రస్తుతం ఉన్న ప్లాంట్లలో మరియు రాబోయే ప్లాంట్లలో స్కిల్డ్, సెమి- స్కిల్డ్, అన్- స్కిల్డ్ క్యాటగిరి లలో 100 శాతం స్థానిక నిరుద్యోగ యువతకు మాత్రమే ఉపాధి కల్పించాలి. కాలుష్యం భారిన పడుతున్న మతాంగి కాలనీ ఇళ్లను తరలించి వారికి పునరావాసం కల్పించాలి. కాంట్రాక్టు ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు అన్ని వసతులతో కూడిన హాస్పిటల్ ను ఏర్పాటు చేసి వైద్య సౌకర్యాలు అందించాలి. కాంట్రాక్టు కార్మికుల మరియు అవుట్ సోర్సింగ్ కార్మికుల కనీస వేతనాలు మరియు అలవెన్స్ లు పెంచాలి.360 కోట్ల రూపాయలు ప్రభావిత డివిజన్ల మరియు గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధి కొరకు కమ్యూనిటీ హాళ్లు, స్కూల్స్, రోడ్స్, డ్రైనేజీ, నిర్మాణం కోసం నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి. సి.ఎస్ ఆర్ నిధులు కేవలము రామగుండం నియోజకవర్గంలో మాత్రమే ఖర్చు చేయాలి. రామగుండం చెరువు పునరుద్ధరణ చేపట్టాలి.ఎన్టీపీసీ పోలీసు స్టేషన్ నుండి మార్కెట్ వరకు ఉన్న ఖాళీ స్థలంలో 100 షాప్ ల నిర్మాణం చేపట్టాలి.పైన పేర్కొన్న ప్రధాన డిమాండ్లను పరిశీలించి రామగుండం నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎన్టీపీసీ సంస్థ రామగుండం అభివృద్ధికి అండగా ఉండాలని , ఎన్టీపీసీ ప్రభావిత ప్రాంతాల ప్రజల మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రజా అభిప్రాయ సేకరణ జరుగుతున్న ప్రదేశం వద్దకు వెళ్లి తమ అభిప్రాయాలను తెలియజేసారుఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్,ఎన్టీపీసీ ప్రభావిత ప్రజలు, మేయర్ అనిల్ కుమార్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హజ్రత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలో చాదర్ సమర్పించిన రామగుండం ఎమ్మెల్యే

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 28**
**పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



హజ్రత్ తాజుద్దీన్ బాబా కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు6వ డివిజన్ సప్తగిరి కాలనీలో నీ హజ్రత్ తాజుద్దీన్ బాబా 164వ జన్మదిన సందర్భంగా మంగళవారం పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ బాబా దర్గాలో పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బాబా వారికి చాదర్ సమర్పించారు. ఆలయ పెద్దలు భక్తులకి దస్తరు బంద్ చేయడం జరిగింది అనంతరం అన్నదనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ లో నాయకులు వివిధ విభగల అధ్యక్షులు తదితరులు ఉన్నారు

# ఎన్టిపిసి తెలంగాణ ప్రాజెక్టు ఏర్పాటుకు వ్యతిరేకులం కాదు..






**మూడు యూనిట్ల ఏర్పాటుకు కృషి చేసింది మేమే ..... ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి ..... రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 28**
**పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి తెలంగాణ ప్రాజెక్ట్ 2 వ దశ లో ఏర్పాటు చేస్తున్న 800 మెగా వాట్ల మూడు విద్యుత్ యూనిట్ల ఏర్పాటుకు వ్యతిరేకం కాదని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ పర్యావరణానికి హని లేకుండా కొత్త విద్యుత్ యూనిట్ల ఏర్పాటు చేయాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ అన్నారు, మంగళవారం తెలంగాణ ప్రాజెక్ట్ ఏర్పాటుకు స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు, ఎన్ టి పి సి లో 4000 మెగావాట్ల తెలంగాణ ప్రాజెక్ట్ ఏర్పాటు బిజెపి ఇతర పార్టీలతో రావడంలేదని ఇది రాష్ట్ర విభజన సందర్భంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ స్వయంగా ప్రకటించారని అన్నారు, ఇందులో మొదటి దశలో రెండు యూనిట్లు ఏర్పాటు చేయగా మిగతా మూడు యూనిట్ల ఏర్పాటుకు బీఆర్ఎస్ ప్రభుత్వం పి పి ఏ చేసుకోకుండా నిలిపి వేసిందని అన్నారు, దీనిని ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి రామగుండంలో మళ్లీ 3 యూనిట్ల ఏర్పాటు చేసేందుకు కృషి చేసింది మే తామే అని అన్నారు, ఎన్ టి పి సి యాజమాన్యం సి ఎస్ ఆర్ నిధుల అమలులో నిర్లక్ష్యం వహిస్తుందని ఇక్కడి ప్రజలు దుమ్ము ధూళితో ఇబ్బందులకు గురవుతుంటే స్థానిక నిధులను సంబంధంలేని దూర ప్రాంత జిల్లాలలో ఖర్చు చేస్తూ స్థానిక ప్రజలను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు, భూ నిర్వాసితులకు గతంలో గతంలో కుదిరిన ఒప్పందాలను అమలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా వేధింపులకు గురి చేసే విధానాన్ని మానుకోవాలని

అదేవిధంగా కార్మికుల కుటుంబాలకు మెరుగైన వైద్య సౌకర్యం అందించేందుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఎన్ టి పి సి యాజమాన్యం ఏర్పాటు చేయాలని కోరారు, అదేవిధంగా కొత్తగా ఏర్పాటు జరిగే తెలంగాణ ప్రాజెక్టులు స్థానిక నిర్వాసిత గ్రామ యువత తో పాటు నియోజకవర్గ నిరుద్యోగులకు మాత్రమే అవినీతి లేకుండా జిల్లా కలెక్టర్ ద్వారా ఉపాధి



కల్పించాలని డిమాండ్ చేశారు, ఎన్ టి పి సి నిర్మాణం కోసం 17 గ్రామాల తోపాటు అనేక గ్రామాలు కనుమరుగయ్యాయని , స్థానిక ప్రజలు కాలుష్యం బారిన పడుతున్నారని రామగుండం ను దత్తత తీసుకొని అన్ని విధాల అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా రాజీవ్ రహదారి ని ఆనుకొని ఉన్న పది ఎకరాల విలువైన భూమిలో ఏర్పాటు చేసిన 10 మెగావాట్ల సోలార్ ప్లాంట్ అక్కడి నుండి తొలగించి అభివృద్ధి పనులకు ఇవ్వాలని కోరారు, అదేవిధంగా దాన్ని అనుకుని ఉన్న మరో 16 ఎకరాల ఖాళీ భూమిలో స్థానిక ప్రజల కోసం స్టేడియం నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వివిధ స్వచ్ఛంద సంఘాలు, పార్టీల కు చెందిన పిటి స్వామి దిటీ బాలరాజ్ , బయ్యప్ప మనోహర్ రెడ్డి, కొలిపాక సుజాత శశి భూషణ్ కాచే, ఉమామహేశ్వర్, ఖాజా అబిబొద్దిన్, పాత అశోక్, సిహెచ్ ఉపేందర్, భీమ్సేన్, సురేందర్ గౌడ్ తో పాటు పలువురు పాల్గొని అభిప్రాయాలను తెలిపారు , ఇందుకోసం పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు,

**అందరి అభిప్రాయాలను నమోదు చేశాము -జిల్లా కలెక్టర్ కోయ హర్ష**

తెలంగాణ ప్రాజెక్ట్ రెండవ దశ మూడు విద్యుత్ యూనిట్ల ఏర్పాటు కోసం మంగళవారం ఉదయం సాయంత్రం వరకు జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో సుమారు 60 మంది పాల్గొని తమ అభిప్రాయాలను తెలిపారని జిల్లా కలెక్టర్ కోయ హర్ష అన్నారు, స్థానిక టి టి ఎస్ కాలనీ జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు ప్రజలు స్వచ్ఛంద సంఘాల నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారని వీటిని పూర్తిస్థాయిలో నమోదు చేసుకుని కేంద్ర పర్యావరణ శాఖ అధికారులకు పంపడం జరుగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అరుణ శ్రీ తెలంగాణ కాలుష్య నియంత్ర మండలి రామగుండం అధికారి బిక్షపతి పాల్గొన్నారు.



# బెండకాయలను తింటే ఇన్ని లాభాలు కలుగుతాయా.



బెండకాయలు.. వీటినే ఇంగ్లిష్‌లో ఓక్రా అని, లేడీస్ ఫింగర్ అని కూడా పిలుస్తారు. బెండకాయలను మొదటగా ఆఫ్రికాలో పండించారు. అక్కడి నుంచి ఇవి ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలకు వ్యాపించాయి. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది బెండకాయలను ఎంతో ఇష్టంగా తింటుంటారు. వీటితో అనేక రకాల వంటకాలను చేస్తుంటారు. బెండకాయలను లేతగా ఉన్నప్పుడే తినాల్సి ఉంటుంది. ముదిరితే రుచి అంత బాగోవు. ఇక బెండకాయలతో మనం వేపుడు, పులుసు వంటివి చేస్తుంటాం. చాలా మంది వీటిని చారు వంటి వాటిలోనూ వేస్తుంటారు. దీంతో ఇవి చక్కని రుచిని కలిగి ఉంటాయి. అయితే బెండకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వీటిల్లో విటమిన్లు ఎ, సి సమృద్ధిగా ఉంటాయి. అలాగే పొటాషియం, మెగ్నీషియం కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి.

హార్ట్ ఎటాక్ రాదు.. బెండకాయల్లో విటమిన్లు ఎ, సిలతోపాటు మెగ్నీషియం, పొటాషియం, క్యాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనల్ని అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ కాయలను తరచూ తినడం వల్ల వీటిల్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. బెండకాయలను తరచూ తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణాశయం, పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. బెండకాయలను తినడం వల్ల మన శరీరం ఆహారాల్లో ఉండే కొవ్వును శోషించుకోదు. దీంతో శరీరంలో కొలెస్ట్రాల్ చేరకుండా అడ్డుకోవచ్చు. ఫలితంగా రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

అధిక బరువు తగ్గుతారు.. బెండకాయల్లో పాలిఫినాల్స్ అనే సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. అలాగే వీటిల్లో ఫైబర్ కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. మధుమేహం ఉన్నవారికి బెండకాయలు ఒక వరం అనే చెప్పవచ్చు. వీటితో డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. బెండకాయలను తినడం వల్ల విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో రోగాలు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. అధిక బరువు ఉన్నవారు బెండకాయలను తరచూ తింటుంటే బరువును తగ్గించుకోవచ్చు. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేయడంలో బెండకాయలు ఎంతో ఉపయోగపడతాయి. దీంతో అధిక బరువును తగ్గించుకోవచ్చు.

కంటి చూపు మెరుగు పడుతుంది.. బెండకాయల్లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. తరచూ బెండకాయలను తినడం వల్ల కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. వీటిని తింటుంటే శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గించుకోవచ్చు. బెండకాయల్లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. ఈ కాయల్లో క్యాల్షియం, విటమిన్ సి, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇలా బెండకాయలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.


## తరచూ ఒళ్లు నొప్పులుగా ఉంటుందా.. అయితే ఇవే కారణాలు కావచ్చు..!



మనకు తరచూ పలు అనారోగ్య సమస్యలు వస్తూనే ఉంటాయి. వాటిల్లో బాడీ పెయిన్స్ కూడా ఒకటి. ఒళ్లు నొప్పులు అనేవి సహజంగానే మనకు తరచూ వస్తూనే ఉంటాయి. కాస్త ఎక్కువగా పనిచేసినా లేదా పలు ఇతర కారణాల వల్ల కూడా మనకు ఒళ్లు నొప్పులు వస్తుంటాయి. అయితే ఇవి రోజూ సరిగ్గా నిద్రిస్తే ఉండవు. ఇందుకు ఎలాంటి పెయిన్ కిల్లర్స్‌ను వాడాల్సిన పనిలేదు. కానీ కొందరికి మాత్రం ఒళ్లు నొప్పులు ఎల్లప్పుడూ ఉంటాయి. ఇలా ఒళ్లు నొప్పులు ఎల్లప్పుడూ ఉంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఏ పనిచేయలేకపోతుంటారు. బయటకు వెళ్లలేకపోతుంటారు. ఇలా ఒళ్లు నొప్పులు ఎప్పుడూ ఉండడం వెనుక పలు బలమైన కారణాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

నిద్రలేమి.. మనం రోజుకు 6 నుంచి 8 గంటలపాటు నిద్రించాలి. ఈ విషయాన్ని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మనం నిద్రపోయినప్పుడే శరీరం శక్తి వనరులను పునరుత్పత్తి చేసుకుంటుంది. నిద్ర మనల్ని రీఫ్రెష్ చేస్తుంది. అయితే ఈ రోజుల్లో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. తగినంత నిద్ర లేకపోవడం వల్ల శరీం శక్తి వనరులను భర్తీ చేసుకోకపోవడంతో ఒళ్లు నొప్పులు వస్తాయి. కనుక ఒళ్లు నొప్పులకు దీన్ని ప్రధాన కారణంగా చెప్పవచ్చు. శరరీంలో నీరు తగ్గిపోవడం వల్ల నొప్పులకు దారి తీస్తుంది. శరీరానికి అవసరం అయిన నీటిని తాగకపోవడం, దానికి తోడు శరీరం లోంచి నీరు బయటకు పోవడం వల్ల డీహైడ్రేషన్ బారిన పడతారు. దీని వల్ల అలసట, ఒళ్లంతా నొప్పులు వస్తాయి. ఒళ్లు నొప్పులు వచ్చేందుకు దీన్ని కూడా ఒక కారణంగా చెప్పవచ్చు.కీళ్ల నొప్పులు.. రక్తంలో ఐరన్ చాలా ముఖ్యమైన మూలకం అని చెప్పవచ్చు. ఇది తక్కువ మొత్తంలో ఉండడం వల్ల శరీరంలోని వివిధ భాగాలకు పోషకాలు, ఆక్సిజన్ సరిగ్గా లభించవు. ఫలితంగా అలసటతోపాటు బాడీ పెయిన్స్ కూడా వస్తాయి. ఆర్థరైటిస్ లేదా కీళ్ల వాపుల సమస్యలు ఉన్నవారికి కూడా తరచూ ఒళ్లు నొప్పులు వస్తుంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని తగ్గించుకుంటే బాడీ పెయిన్స్‌ను తగ్గించుకోవచ్చని అంటున్నారు. చలి, వానా కాలాల్లో జలుబు, ఫ్లూ సమస్యలు సర్వ సాధారణంగా అందరికీ వస్తూనే ఉంటాయి. అయితే ఈ వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల కూడా విపరీతంగా ఒళ్లు నొప్పులు ఉంటాయి. కనుక ఒళ్లు నొప్పులకు వీటిని కూడా కారణాలుగా చెబుతున్నారు.ఒత్తిడి.. ఒత్తిడి మనల్ని శారీరకంగానే కాక మానసికంగా కూడా ప్రభావితం చేస్తుంది. ఒత్తిడి ఎక్కువైతే శరరీం బాగా అలసిపోతుంది. దీంతో శరీరం మరింత బలహీనంగా మారుతుంది. దీని వల్ల రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. దీంతో మీ శరీరం ఎన్నో రోగాలకు నిలయంగా మారుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇవన్నీ శరీర నొప్పులుకు కారణం అవుతాయని అంటున్నారు. ఇలా మీకు ఒళ్లు నొప్పులు తరచూ వస్తున్నాయంటే ఇవన్నీ కారణాలుగా చెప్పవచ్చు. వీటిల్లో సరైన కారణాన్ని తెలుసుకుని అందుకు తగిన విధంగా సమస్యను పరిష్కరించుకోవాలి. దీంతో ఒళ్లు నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

## పచ్చి బఠానీలను రోజూ ఒక కప్పు ఉడకబెట్టి తినండి.. ఏం జరుగుతుందో తెలుసా..?



పచ్చి బఠానీలు అంటే చాలా మందికి ఇష్టంగానే ఉంటుంది. వీటిని ఉడకబెట్టి లేదా వేయించుకుని తింటుంటారు. ఇలా తింటే ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. ఇక అనేక రకాల మసాలా వంటకాలు, రైస్ వంటకాల్లోనూ పచ్చి బఠానీలను వేస్తుంటారు. పచ్చి బఠానీలతో చేసే కూరలు చాలా రుచిగా ఉంటాయి. అయితే పచ్చి బఠానీల్లో వాస్తవానికి ఎన్నో పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా మన శరీరానికి ఉపయోగపడే అనేక రకాల విటమిన్లు, మినరల్స్‌తోపాటు ఫైబర్ కూడా సమృద్ధిగా లభిస్తుంది. ఈ క్రమంలోనే పచ్చి బఠానీలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. వీటిని రోజూ ఒక కప్పు మోతాదులో ఉడకబెట్టి తింటే ఎన్నో లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

అధిక బరువు తగ్గుతారు..పచ్చి బఠానీల్లో అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఇవి మన శరీరానికి శక్తిని, పోషణను అందిస్తాయి. వీటిని ఏ ఆహారంలో అయినా సరే కలిపి తినవచ్చు. లేదా ఉడకబెట్టి నేరుగానే తినవచ్చు. ఒక కప్పు పచ్చి బఠానీలను తినడం వల్ల సుమారుగా 50 నుంచి 60 క్యాలరీలు మాత్రమే లభిస్తాయి. అలాగే ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. అంతగా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఫలితంగా ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. కనుక అధిక బరువు ఉన్నవారు బరువు తగ్గాలని చూస్తుంటే వీటిని కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకుంటే ఫలితం ఉంటుంది. పచ్చి బఠానీలను తింటుంటే ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. నాన్ వెజ్ తినలేని వారికి ఇవి మంచి ప్రోటీన్లను అందిస్తాయి. ఒక కప్పు పచ్చి బఠానీలను తింటే సుమారుగా 30 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. దీంతో శక్తి లభిస్తుంది. కండరాలు ఉత్తేజం అవుతాయి.

ఎముకల బలానికి..పచ్చి బఠానీల్లో క్యాల్షియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఒక కప్పు పచ్చి బఠానీలను తింటే సుమారుగా 20 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంది. ఇది ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. పచ్చి బఠానీలను ఒక కప్పు మోతాదులో తింటే ఐరన్ 5 మిల్లీగ్రాముల మేర లభిస్తుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. వీటిని తింటే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఒక కప్పు మోతాదులో వీటిని సేవిస్తే సుమారుగా 10 నుంచి 15 గ్రాముల మేర ఫైబర్ లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. అజీర్తి, గ్యాస్, మలబద్దకం సమస్య నుంచి ఉపశమనం అందిస్తుంది. అలాగే బరువు తగ్గేందుకు కూడా ఈ ఫైబర్ ఎంతగానో సహాయ పడుతుంది.

విటమిన్ ఎ..పచ్చి బఠానీలను ఒక కప్పు మోతాదులో తింటే మనకు రోజకు కావల్సిన విటమిన్ ఎలో 4 శాతం వరకు లభిస్తుంది. అదే విటమిన్ కె అయితే 20 శాతం, విటమిన్ సి 15 శాతం, మాంగనీస్ 20 శాతం మేర లభిస్తాయి. పచ్చి బఠానీల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. వీటిల్లోని విటమిన్ కె ఎముకలను బలంగా ఉంచడంతోపాటు గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం అవకుండా జాగ్రత్త పడవచ్చు. వీటిల్లో ఉండే విటమిన్ సి చర్మాన్ని సంరక్షించడంతోపాటు రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. ఇలా పచ్చి బఠానీలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు.

## రోజూ వీటిని నాలుగు తినండి చాలు..




మార్కెట్‌లో మనకు అనేక రకాల పండ్లు డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ లభిస్తుంటాయి. వాటిల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. కానీ చాలా వరకు అలాంటి డ్రై ఫ్రూట్స్ గురించి చాలా మందికి తెలియదు. వాస్తవానికి అలాంటి డ్రై ఫ్రూట్స్ మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు. వాటిని తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అలాంటి వాటిలో యాప్రికాట్స్ కూడా ఒకటి. ఇవి పండ్లుగానే కాక మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ అందుబాటులో ఉంటాయి. యాప్రికాట్స్‌ను ఎక్కువగా పండ్ల స్టాల్స్‌లో, సూపర్ మార్కెట్లలో చూసే ఉంటారు. ఇవి నారింజ రంగులో ఉంటాయి. రుచి పుల్లగా, తియ్యగా ఉంటుంది. అయితే ఈ యాప్రికాట్స్ మనకు అనేక లాభాలను అందిస్తాయి. రోజూ కనీసం నాలుగు యాప్రికాట్స్‌ను తింటే చాలు.. అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

కంటిచూపు, చర్మ సంరక్షణకు..యాప్రికాట్స్‌లో విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటుంది. ఇది కళ్లకు తేమను అందిస్తుంది. దీంతో కళ్లు పొడిబారడం, దురదలు పెట్టడం తగ్గుతుంది. కంప్యూటర్ల ఎదుట ఎక్కువ సేపు కూర్చుని పనిచేసేవారికి సహజంగానే ఈ సమస్యలు వస్తుంటాయి. కనుక వారు ఈ పండ్లను తింటే కళ్లు పొడి బారడాన్ని తగ్గించుకోవచ్చు. దీంతోపాటు కళ్లలో ఉండే మంట తగ్గిపోతుంది. అలాగే ఈ పండ్లను తినడం వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. రేచీకటి తగ్గుతుంది. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలను రాకుండా అడ్డుకోవచ్చు. యాప్రికాట్స్‌లో విటమిన్లు ఎ, సి సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మ కణాలను రక్షిస్తాయి. విటమిన్ సి వల్ల శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

జీర్ణ వ్యవస్థ పనితీరుకు..యాప్రికాట్స్‌లో సాల్యుబుల్, ఇన్‌సాల్యుబుల్ ఫైబర్ రెండూ ఉంటాయి. ఇవి మలాన్ని మెత్తగా చేస్తాయి. దీంతో మలబద్దకం ఉండదు. రోజూ సుఖ విరేచనం అవుతుంది. అలాగే జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, అజీర్ణం వంటివి ఉండవు. యాప్రికాట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వాపుల నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. దీంతో గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. అలాగే ఈ పండ్లలో ఫినోలిక్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. దీంతో క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి.

రోగ నిరోధక శక్తికి.. యాప్రికాట్స్‌లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లామేటరీ ఏజెంట్‌గా పనిచేస్తుంది. దీంతో రోగ నిరోధక వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. యాప్రికాట్స్‌లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. అలాగే యాప్రికాట్స్‌ను తినడం వల్ల లివర్ సురక్షితంగా ఉంటుంది. లివర్ పనితీరు మెరుగు పడుతుంది. ఇలా డ్రై యాప్రికాట్స్‌ను రోజుకు కనీసం 4 తింటే చాలు, అనేక లాభాలను పొందవచ్చు. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

## జామ ఆకులు మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు.. ఈ విషయాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..



జామ పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్న విషయం అందరికీ తెలిసిందే. జామకాయలను కూడా చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఇవి మనకు ఏడాది పొడవునా దాదాపుగా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. జామ పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. జామ పండ్లలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. రోగాలు రాకుండా చూస్తుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. ఈ పండ్లలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం ఉండవు. ఇలా జామ పండ్లతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. అయితే కేవలం పండ్లే కాదు.. ఆకులు కూడా మనకు కలిగే అనేక వ్యాధులను తగ్గించడంలో ఎంతగానో పనిచేస్తాయి.


నోటి సమస్యలకు..జామ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. ఇవి మనకు కలిగే వ్యాధులను నయం చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. జామ ఆకుల్లో అధిక మొత్తంలో ట్యానిన్స్, ఆక్సలేట్స్ ఉంటాయి. అందువల్ల నోటిపూత, నోటిలో పుండ్లు, చిగుళ్ల వాపు, గొంతు నొప్పి వంటి నోటి సమస్యలతో బాధపడేవారు లేత జామ ఆకులను నమిలితే ప్రయోజనం ఉంటుంది. లేదా జామ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను నోట్లో పోసుకుని పుక్కిలించాలి. దీంతో సమస్యలు తగ్గుతాయి. అలాగే జామ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుంటే శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది.

వెన్ను నొప్పికి..ప్రస్తుత తరుణంలో చాలా మంది వెన్ను నొప్పి సమస్యతో బాధపడుతున్నారు. నిత్యం కంప్యూటర్ల ఎదుట కూర్చుని పనిచేసే ఉద్యోగాలు చేస్తున్నారు. దీంతో వెన్ను నొప్పి వస్తోంది. అయితే ఈ సమస్య ఉన్నవారు జామ ఆకుల నీళ్లను రోజూ తాగుతుండాలి. ఈ ఆకుల్లో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే జామ ఆకుల నీళ్లను రోజూ సేవిస్తుంటే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. జామ ఆకుల్లో క్యాన్సర్ కణాలను నాశనం చేసే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలు రక్షించబడతాయి. క్యాన్సర్లు రాకుండా ఉంటాయి.

నిద్రలేమి సమస్యకు..రాత్రి పూట జామ ఆకులతో తయారు చేసిన నీళ్లను భోజనం చేసిన అనంతరం తాగితే మైండ్ రిలాక్స్ అవుతుంది. ఒత్తిడి, ఆందోళన నుంచి బయట పడవచ్చు. దీంతో మనస్సు ప్రశాంతంగా మారి చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. జామ ఆకుల నీళ్లను రోజూ తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. పొట్టలో గ్యాస్ ఉత్పత్తి కాదు. మలబద్దకం నుంచి ఉపశమనం పొందవచ్చు. జామ ఆకుల నీళ్లను తాగితే శరీరంలోని అన్ని అవయవాలకు రక్త సరఫరా మెరుగు పడుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

# చరిత్ర సృష్టించిన భద్రాచలం అమ్మాయి

**110 పరుగులు చేసి, 3 వికెట్లు తీసిన గొంగడిత్రిష**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / జనవరి 28 /అక్షరం న్యూస్ : ఐసీసీ అండర్–19 మహి ళల టీ20 ప్రపంచకప్ లో తెలంగాణ తేజం గొంగడిత్రిష చరిత్ర సృష్టించింది. స్కాట్లాండ్ జరుగుతున్న మ్యాచ్లో ఆమె కేవలం 50 బంతుల్లోనే మెరుపు సెంచ రీ సాధించింది. తద్వారా అండర్ 19 మహిళల టీ20 వరల్డ్ కప్ లో సెంచరీ సాధించిన తొలి ప్లేయర్ గా రికార్డు పుటలకెక్కింది. ఈ మ్యాచ్లో త్రిష 53 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో సెంచరీ పూర్తి చేసుకుంది. ఈ మ్యాచ్లో మొత్తంగా 59 బంతులు ఎదుర్కొన్న త్రిష 13 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 110 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. ఫలితంగా మొదట బ్యాటిం గ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 208 పరుగుల రికార్డు స్కోర్ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి చెందిన త్రిష ఈ టోర్నీలో టాప్ స్కోరర్ గా కొనసాగు తోంది. ఈ 110 పరుగులతో ఐసీసీ అండర్–19 మహిళ ల టీ20 ప్రపంచకప్ ప్రస్తుత సీజన్ లో త్రిష స్కోరు 230 పరుగులకు చేరుకుంది. 19 ఏళ్ల త్రిష తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలంలో పుట్టింది. రైట్ హ్యాండ్ బ్యాటింగ్తో పాటు రైట్ ఆర్మ్ లెగ్ బ్రేక్ బౌలింగ్ కూడా వేసే త్రిష దేశవాలీ క్రికెట్లో హైదరాబాద్కు ప్రాతినిధ్యం వహించింది. ఇప్పుడు మలేషియా వేదికగా జరుగుతోన్న ఐసీసీ అండర్ 19 మహిళల టీ20 ప్రపంచకప్ లో భారీగా పరుగులు సాధిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పి డి ఎస్ యుపోస్టర్ ఆవిష్కరిం చిన జిల్లా కమిటీ

**విద్యా లక్ష్యాలను విస్మరించిన పాలకులు**

**పిడిఎస్ యు రాష్ట్ర, జిల్లా ప్రధాన కార్యదర్శులు**




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 28/ అక్షరం న్యూస్ : 4,5తేదీలలో జరిగే రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్లు ఆవిష్కరణ. విద్యారంగ బలోపేతం కోసం, పాలకులు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం, ఫిబ్రవరి 4,5 తేదీలలో బత్తుల నగర్, (శుభం ఫంక్షన్ హాల్) భద్రాచలం పట్టణంలో జరిగే పిడిఎస్యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని పి డి ఎస్ యు రాష్ట్ర, జిల్లా ప్రధాన కార్యదర్శులు నామాల ఆజాద్, కాంపాటి పృథ్వీ పిలుపునిచ్చారు. స్థానిక భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పి డి ఎస్ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతిశీల విద్యార్థి రత్నాలు కామ్రేడ్ జార్జిరెడ్డి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ శ్రీపాద శ్రీహరి కోలాశంకర్ రంగవల్లి స్నేహలత లాంటి అమరవీరుల స్ఫూర్తితో విద్యారంగ సమస్యను పరిష్కారం కోసం అవిశ్రాంత పోరాటం చేస్తుందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యా కాషాయకరణ చేయడం కోసం యూనివర్సిటీలలో విసీల నియామకాలు గవర్నర్లకు కట్టబెట్టి రాష్ట్ర ప్రభుత్వాలను భాగస్వామ్యం చేయకపోవడం దుర్మార్గమన్నారు. విద్యారంగంలో మోడీ ప్రభుత్వం సంస్కరణల పేరుతో మత చాందస భావాలను చొప్పించేటువంటి మతోన్మాద విధానాలను తప్పికొడతామన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉండి విద్యారంగ సమస్యను పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేస్తానని చెప్పినటువంటి రేవంత్ రెడ్డి నేడు అధికారంలోకి వచ్చాక విద్యారంగాన్ని విస్మరించడం సమంజసం కాదన్నారు. కనీసం విద్యార్థులకు ఇవ్వవలసినటువంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్, మెస్, కాస్మొటిక్ బకాయిలను కూడా విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నటువంటి విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 4, 5 5 తేదీలలో భద్రాచలం పట్టణంలో జరిగే రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో తీర్మానాలు చేసుకొని తీర్మానాల వెలుగులో భవిష్యత్తు కార్యాచరణ తీసుకొని, గత ఉద్యమాలను సమీక్షించుకొని, భవిష్యత్ విద్యార్థి ఉద్యమ బలోపేతం కోసం కృషి చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు భద్రాచలం డివిజన్ కార్యదర్శి శివ ప్రశాంత్, నాయకులు నరసింహారావు, సంధ్య, శృతి, అనూష, బాలకృష్ణ, సాయి, వర్ధన్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా/ 28 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర డా,,బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని వైరా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల గురించి కలిసి త్వరితగతన మా వైరా నియోజకవర్గానికి కావలసిన మౌలిక వసతులకు సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించాలని త్వరితగతన నిధులు మంజూరు చేసి ప్రొసీడింగ్స్ ఇవ్వాలని కోరారు .అనంతరం ముఖ్యమంత్రి ని వైరా నియోజకవర్గ నాయకులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# గిరి బిడ్డలు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**టీజేఎస్ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 28/ అక్షరం న్యూస్ : గిరి బిడ్డలు చక్కగా చదువుకొని, జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం ఆకాంక్షించారు. మంగళవారం భద్రాచలం విచ్చేసిన ఆయనగిరిజన బీఈడీ కళాశాలను సందర్శించారు. సందర్భంగా విద్యార్థులతో ఆయన మమేకమై మాట్లాడుతూ దేశంలోనే ఏకైక గిరిజన బీఈడీ కళాశాల భద్రాచలం లో ఉండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చదువు యొక్క ప్రాముఖ్యతను ఆయన విద్యార్థిని విద్యార్థులకు చక్కగా వివరించారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న మన దేశానికి చెందిన సుమారు 7 లక్షల మందిని వెనక్కి పంపించేందుకు అమెరికా ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు. తక్కువ జీతంతో పని చేస్తున్న మన వారిని వెనక్కి పంపి అక్కడ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ఆ ప్రభుత్వం ఇటువంటి నిర్ణయం తీసుకుందన్నారు. చదువుతూనే మన సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, చదువుతూనే సంఘంలో గౌరవం పెరుగుతుంది అన్నారు. మీరు మీ గ్రామాలకు వెళ్లినప్పుడు ఖాళీ సమయంలో చుట్టుపక్కల ఉన్న విద్యార్థులకు చదువు నేర్పాలని కోరారు. అనంతరం విద్యార్థులు కళాశాలలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఆయన వెంటనే వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, ఉపాధ్యాయులు నవీన్, కిషోర్, బోధ నేతర సిబ్బంది, తెలంగాణ జన సమితి నాయకులు తిప్పన సిద్ధులు, రేపాక రామారావు గుప్తా, పూనెం ప్రదీప్ కుమార్, బి దేవదానం ఎం నాగిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, నబి సాహెబ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పైన ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి

- **సీఎం రేవంత్ రెడ్డిపై నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్**
- **మాజీ మంత్రి కేటీర్ నిందితుడు కాదు.. సీఎం రేవంత్ రెడ్డి నిందితుడు**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 28/ అక్షరం న్యూస్ : సీఎం రేవంత్ రెడ్డి పాలన రోజు రోజుకు దారి తప్పుతుందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రేవంత్ రెడ్డి కేవలం ఆయన బంధువుల కోసమే పని చేస్తున్నారని, ప్రజలను గాలికి వదిలేశారని ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం నార్సింగి పోలీసులను ఆయన కలసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని ముఖ్యమంత్రి తూట్లు పొడిచే విధంగా వివరిస్తున్నారు అని మండిపడ్డారు. తెలంగాణకు రావాల్సిన వేలకోట్ల పెట్టుబడులు పక్క రాష్ట్రాలకు తరలి పోతున్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల నాశనం అయిపోతున్నాయని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి పై సెక్షన్ 316 కింద కేసు నమోదు చేయాలని అన్నారు. ఫార్ములా ఈ కార్ రేస్ లో అసలు నిజాలు తప్పుదోవ పడుతున్నాయని వివరించారు. ప్రతిపక్ష నాయకులపై లేనిపోని కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ఫార్ములా ఈ కార్ రేస్ లో ఏసీబీ ఈడీ విచారణ చేసి ఏమి తేల్చలేక పోయారని అన్నారు. ఫార్ములా ఈ కార్ రేస్ లో ఎలాంటి అవినీతి జరగలేదని తెలిపారు. రేవంత్ రెడ్డి తన అధికారాన్ని ఉపయోగించుకొని బంధువులకు టెండర్లు ఇప్పించే పనిపై అమెరికా వెళ్లి వచ్చారని మండిపడ్డారు.

దీంతోపాటు కైట్ ఫెస్టివల్ పెట్టి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేశారని మండిపడ్డారు.రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ముషీరాబాద్ ఎమ్మెల్యే గోపాల్, బీజేఎంపీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# త్రిషకు అభినందనల వెల్లువ

**భద్రాచలంలో మోటార్ సైకిల్ ర్యాలీ**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 28/ అక్షరం న్యూస్ : వరల్డ్ కప్ అండర్ –19 క్రికెట్ టోర్నమెంట్ లో భద్రాచలం పట్టణానికి చెందిన గొంగడి త్రిష మెరుపు వేగంతో సెంచరీ చేసి వరల్డ్ రికార్డు సొంతం చేసుకున్న నేపథ్యంలో భద్రాచలం పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. త్రిష చాటిన ప్రతిభతో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. నెహ్రూ కప్ క్రికెట్ ఆర్గనైజర్స్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం భారీ మోటార్ సైకిల్ ర్యాలీ జరిపి త్రిష కు తమ సంఘీభావాన్ని తెలిపారు. స్థానిక క్రికెట్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ.. మార్కెట్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, యూబీ సెంటర్, రామాలయం రోడ్డు మీదుగా సాగింది. జయహో త్రిష అంటూ... క్రికెట్ అభిమానులు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. భద్రాచలం పట్టణానికి చెందిన గొంగడి త్రిష... ప్రపంచ స్థాయిలో తన ప్రతిభ చాటటం భద్రాచలానికే గర్వకారణం అని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, సీనియర్ క్రికెటర్ బుడగం శ్రీనివాస్, కొండరెడ్ల సంఘం వ్యవస్థాపకులు ముర్ల రమేష్, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, నెహ్రూ కప్ కన్వీనర్ ఎస్ కే సలీం, కోశాధికారి కుంచాల సదానందం (సిద్దు ), సభ్యులు పూనేం ప్రదీప్ కుమార్, రేపాక రామారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సరెళ్ల నరేష్, దొడ్డిపట్ల కోటేశ్వరరావు, స్పైసీ రామకృష్ణారెడ్డి, బలుసు సతీష్, ఉడతా రమేష్, క్రికెటర్స్ ఆనంద్ పాల్, ప్రవీణ్, ప్రసాద్, గూటాల శ్రీనివాస్, మదర్ తెరిసా బ్లడ్ డోనర్స్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం హర్షణీయం

**గండిపేట్ మండల ఎమ్మార్పీఎస్ మాజీ ఉపాధ్యక్షులు డప్పు అర్జున్ మాదిగ**



రంగారెడ్డి /రాజేంద్ర నగర్/ గండిపేట్ /జనవరి 28/ అక్షరం న్యూస్ : ముప్పై ఏళ్ళ ఆత్మగౌరవ పోరాట యోధులు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం సంతోషంగా ఉందని గండిపేట్ మండల ఎమ్మార్పీఎస్ మాజీ ఉపాధ్యక్షులు డప్పు అర్జున్ మాదిగ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. మాదిగల సామాజిక న్యాయం కోసం 30 ఏళ్లుగా అవిశ్రాంత పోరాటానికి పద్మశ్రీ అవార్డు దక్కడం గర్వించదగ్గ విషయమన్నారు. 1994లో ప్రకాశం జిల్లాలోని చిన్నగ్రామం ఈదుడి నుంచి 20 మంది యువకులతో మాదిగ దండోరా అంటూ పోరాటం సాగించారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ జరగాలని సుదీర్ఘ కాలం ఉద్యమం చేశారని గుర్తు చేశారు. ఏ ఉద్యమంలో పాల్గొన్నా ప్రభుత్వం మెడలు వంచి అనుకున్న లక్ష్యాన్ని సాధించిన ఘనత మందకృష్ణ మాదిగకు దక్కిందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో నిరంతరం ప్రజల పక్షాన పోరాడాలని ఆకాంక్షించారు.

# మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు ఇచ్చినందుకు వైరా ప్రజలు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం ..

**మోడీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు ..**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా/ 28 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ లోని మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు ఇచ్చినందుకుగాను వైరా ప్రజలు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కటింగ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మరియు బాణాసంచా స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తిగనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు ఫమ్మి తిరుమలరావు మరియు వెంకట్ కర్న తిరుమలరావు రవి కన్నెగంటి ఉసేను పూర్ణ కంటి రామారావు వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో మేజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ హైకోర్టు జడ్జికి వినతిపత్రం అందజేత




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా/28 (అక్షరంన్యూస్)

వైరా,కొణిజర్ల,తల్లాడ,ఏన్కూర్, చింతకాని మండలాల ప్రజలు ప్రస్తుతం కోర్టు కేసుల నిమిత్తం మధిర, సత్తుపల్లి, లేదా ఖమ్మం వెళ్ళవలసి వస్తుంది. బలహీన వర్గాలు, మహిళలు మరియు సీనియర్ సిటిజన్లకు న్యాయం పొందడంలో ఆర్థిక పరంగా రవాణా పరంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

దీనిని దృష్టిలో పెట్టుకొని వైరా నియోజకవర్గ కేంద్రం అయిన వైరాలో మెజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతయినా ఉన్నదని కోర్టులు లేకపోవడం వలన కాక్షిదారులు, న్యాయవాదులు ఇబ్బందులు పడవలసిన వస్తుందని, కోర్టు విచారణలకు హాజరు కావడం చాలా కష్టంగా మారిందని అందువలన వైరామండల కేంద్రంలో కోర్టు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతయినా ఉంది. 2009లో వైరా నియోజకవర్గంగా మారినప్పటికీ వైరా నుండి దాదాపు 35–45 కిలోమీటర్ల దూరంలో ఉన్న మధిరలో కోర్టుకు లేదా సత్తుపల్లి కోర్టుకి వెళ్ళాల్సి వస్తుందని అదే వైరాలో కోర్టు ఏర్పాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రమైన వైరాలో మేజిస్ట్రేట్ కోర్టు సముదాయం ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తూ ఖమ్మం జిల్లా కోర్టు రెండవ సీనియర్ సివిల్ కోర్టు ప్రారంభం కోసం విచ్చేసిన తెలంగాణ హైకోర్టు జడ్జి ఖమ్మం జిల్లా పోర్టు పోలియో అడ్మినిస్ట్రేటివ్ జడ్జి శ్రీమతి సాయి సుధగారికి వినతి పత్రాన్ని సమర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చింతనిప్పు వెంకట్, పలువురు ఎగ్జిక్యూటివ్ మెంబర్లు వైరా ప్రాంతానికి చెందిన న్యాయవాదులు సంపసాల వరదరాజు, బండారు నరేష్ బాబు, లగడపాటి కృష్ణమోహన్, లగడపాటి నెహ్రూ, చెరుకూరి సుబ్రమణ్యం, కుమారి ఫణిహారం లిఖిత తదితర ప్రముఖ న్యాయవాదులు వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

# ఘనంగా ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం





**ప్రధానోపాధ్యాయుడు షఫీయుద్దీన్ సేవలు మరువలేనివి**

**మండల విద్యాధికారి: ఎ వెంకటేశం**

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 28/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న మొహమ్మ ద్ షఫీయుద్దీన్ పిఆర్ టియు రాష్ట్ర అసో సియేట్ అధ్యక్షుడు ఈనెల 31తేదీనఉద్యో గ విరమణ పొందుతున్న సందర్భంగా మం గళవారం పట్టణ కేంద్రంలోని బాలగౌడ్ ఫం క్షన్ హాలులో ఉద్యోగ విరమణసన్మాన మ హోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు స భాధ్యక్షుడుపట్లోళ్ల శ్రీనివాస్ పిఆర్టియుమం డల శాఖ అధ్యక్షుడు స్వాగతోపన్యాసం చే శారు పాఠశాలలోపనిచేస్తున్న ఉపాధ్యా యులు తమతో ప్రధానోపాధ్యాయునికి ఉ న్న అనుబంధాన్ని ఈ సందర్భంగా పంచు కున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా పుట్ట శ్రీనివాస్ రెడ్డి పిఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి హాజరయ్యారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపా ధ్యాయుడు షఫీయుద్దీన్ అంకితభావం స మయపాలనతో క్రమశిక్షణతోవిధులు నిర్వ హించారని వారి సేవలను కొనియాడారు సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుని పాత్ర ఎంతో గొప్పదని ఆయన నిరూపించి గౌర వంగా పదవీ విరమణ పొందడం గొప్ప అ దృష్టమని అన్నారు ఈ పదవివిరమణ షష్టి పూర్తి మహోత్సవం అనిర్వచనీయమైన ఈ దంపతుల శేష జీవితం నిండు నూరేళ్లు ఆ యురారోగ్యాలతో సుఖసంతోషాలతో అ నునిత్యం ఆనందమయంగా సాగాలని ఆ కాంక్షిస్తూ ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మండలవిద్యాధికారి ఏ వెంకటేశం మాట్లాడుతూ ప్రధానోపాధ్యా యుడు షఫీఉద్దీన్ విద్యారంగంలో విద్యా ర్థులతోపాటు పిఆర్టియు సంఘానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు ఆ యన ఎంతోమందివిద్యార్థులను ఒక ఉన్న త స్థాయికి తీసుకువచ్చేందుకు అహర్నిశ లు కృషిచేసి పదవీ విరమణ పొందడం సం తోష తగ్గ విషయమని అన్నారు కార్యక్ర మంలో భాగంగా పాఠశాలకు చెందిన చి న్నారులు సాంస్కృతిక గీతాలకు నృత్యం చేశారు తొలి మహిళా ఉపాధ్యాయురాలై నసావిత్రిబాయి పూలే విద్యారంగానికి అం దించిన సేవలపై చేసిన కార్యక్రమం ప్రేక్షకు లను ఆకట్టుకుంది అనంతరంసన్మాన గ్రహీ త మహమ్మద్ షఫీయుద్దీన్ మాట్లాడుతూ తన (38) వసంతాల ఉపాధ్యాయ వృత్తి ప్ర స్థానంలో ఎందరో విద్యార్థుల్ని జాతిగర్విం చే ఉత్తములుగా ఉన్నతులుగా తీర్చిదిద్దా ననిఎక్కడ పనిచేసినాసహచరఉపాధ్యా యులు గ్రామస్తులు పూర్తి సహాయ సహకా రాలు అందించారని అన్నారు పిఆర్టియు సంఘంలో మండల జిల్లా స్థాయి నుండి రా ష్ట్ర స్థాయివరకు ఎన్నోపదవులను బాధ్యా యుతంగా నిర్వహించినట్లు పదవులు వ రించడంలో తనకు సహకరించిన తోటి ఉ పాధ్యాయులకు మండల జిల్లా రాష్ట్ర స్థా యి పీఆర్టీయూ నాయకులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు అనం తరం ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని వివిధ మండలాలకుచెందిన పిఆర్ టియు నాయ కులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయు లు ఉపాధ్యాయురాలు బంధుమిత్రులు శ్రే యభిలాషులు పూలమాలలువేసి శాలువా లతో సన్మాన గ్రహీతకు ఘనంగా సన్మానిం చారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాజీ ఎంపీపీలుచెన్న లక్ష్మణ్ నక్క గంగాధర్ మా జీ జడ్పీటీసీలు షేక్ గయాజుద్దీన్ చినబాలి సామేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెం కట్ రామ్ రెడ్డి విశ్రాంతఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆకుల కిష్టయ్య తదితరులు వి విధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయులు విశ్రాంత ఉపా ధ్యాయులు పిఆర్ టి యు మండల జిల్లా నాయకులు బంధుమిత్రులు కుటుంబ స భ్యులు తదితరులు పాల్గొన్నారు

## చెత్త సేకరణకు ప్రజలు సహకరించాలని కమిషనర్ శరత్చంద్ర



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 28/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్త సేకరణకు ప్రజలు సహకరించాలని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర సూచించారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని 14 వ డివిజన్ అక్బర్ నగర్ కాలనీ, 13వ డివిజన్ వెస్ట్ అండ్ కాలనీ, 12 డివిజన్ ఆనంద్ నగర్ కాలనీలలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా చెత్త సేకరణపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని అన్నారు. ఈ మేరకు ప్రజలు సహకరించాలని తెలిపారు. ఎక్కడ రోడ్లపై చెత్త వేయకూడదని, మున్సిపల్ సిబ్బందికి చెత్తను అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు రామాంజులు, సుభాష్, సురేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర సృష్టించిన తెలంగాణ అమ్మాయి..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 28 (అక్షరంన్యూస్)

ఐసీసీ అండర్-19 మహి ళల టీ20 ప్రపంచకప్ లో తెలంగాణ తేజం గొంగడి త్రిష చరిత్ర సృష్టించింది. స్కాట్లాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఆమె కేవలం 50 బంతుల్లోనే మెరుపు సెంచ రీ సాధించింది. తద్వారా అండర్ 19 మహిళల టీ20 వరల్డ్ కప్ లో సెంచరీ సాధించిన తొలి ప్లేయర్ గా రికార్డు పుటలకెక్కింది. ఈ మ్యాచ్‌లో త్రిష 53 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో సెంచరీ పూర్తి చేసుకుంది. ఈ మ్యాచ్‌లో మొత్తంగా 59 బంతులు ఎదుర్కొన్న త్రిష 13 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 110 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. ఫలితంగా మొదట బ్యాటిం గ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 208 పరుగుల రికార్డు స్కోర్ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి చెందిన త్రిష ఈ టోర్నీలో టాప్ స్కోరర్ గా కొనసాగు తోంది. ఈ 110 పరుగులతో ఐసీసీ అండర్-19 మహిళ ల టీ20 ప్రపంచకప్ ప్రస్తుత సీజన్‌లో త్రిష స్కోరు 230 పరుగులకు చేరుకుంది. 19 ఏళ్ల త్రిష తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలంలో పుట్టింది. రైట్ హ్యాండ్ బ్యాటింగ్‌తో పాటు రైట్ ఆర్మ్ లెగ్ బ్రేక్ బౌలింగ్ కూడా వేసే త్రిష దేశవాలీ క్రికెట్‌లో హైదరాబాద్‌కు ప్రాతినిథ్యం వహించింది. ఇప్పుడు మలేషియా వేదికగా జరుగుతోన్న ఐసీసీ అండర్ 19 మహిళల టీ20 ప్రపంచకప్ లో భారీగా పరుగులు సాధిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

## భక్తిశ్రద్ధలతో శబే మేరాజ్ జరుపుకున్న ము స్లిం సోదరులు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 28/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో శబే మెరా జ్ జరుపుకున్నారు శబే మేరాజ్ ను పుర స్కరించుకొని పట్టణంలోని అన్ని మస్జిదు లను విద్యుత్ దీపాలతో సుందరంగా అ లంకరించారు పట్టణంలోని ఉస్మానియా మస్జిద్ జామియా మస్జిద్ కరీమియా మస్జి ద్ రఫియా సుల్తానా మస్జిద్ మునవ్వర్ మస్జిద్ లలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రా ర్థనలు నిర్వహించారు ప్రవక్త మహమ్మద్ సఆస యొక్క బోధనలు మరియు ఆయన జీవితంలో ఆచరించిన అంశాలను వివరి స్తూ ముస్లింలు నిజజీవితంలో ఆచరించా ల్సిన నియమ నిబంధనలను వివరించారు కరీమియ మసీదులో చిన్నారుల కోసం ఇ స్లామిక్ బోధనలపై ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఇందులో పాల్గొన్న చిన్నారు లకు ప్రత్యేక బహుమతులను ప్రదానం చే శారు

## పేదలకు ఎర్రజెండే అండ ...భాగం



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ వైరా /జనవరి 28 (అక్షరంన్యూస్)

పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సాగు భూములు, ఇళ్ల స్థలాలు ఇల్లు కనీస న్కా ఽ ఀ ం ా ్య ల కలపనాకోసం పేద ప్రజల పక్షాన అండగా నిలిచింది సిపిఐ ఎర్రజెండేనని తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. కొణిజర్ల మండలం రామ నరసయ్య నగర్ గ్రామంలో మంగళవారం కంపసాటి వెంకన్న అధ్యక్షతన జరిగిన అమరజీవి యాస శీను వర్ధంతి సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డు పక్క ఇల్లు పెన్షన్లు పేద ప్రజల కు మౌలిక సదుపాయాలు కలపంలో నిర్లక్ష్యం చేయటం వల్ల గ్రామ గ్రామాన సమస్యలు పెరిగాయని వారు ఆరోపించారు .ప్రస్తుతం ప్రజల కోరుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో సంపూర్ణంగా ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు ఎదురుచూస్తున్నారు తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఇచ్చిన ఎన్నికల హామీని సంపూర్ణంగా అమలు చేయాలని ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భూమికోసం భుక్తి కోసం సాగిన సమరశీల పోరాటాల ద్వారా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకత్వంలో వేలాది ఎకరాలు సాగు భూమిని హరిజన గిరిజన పేద బడుగు వర్గాల ప్రజలకు అందించిన ఘనత ఆనాటి కమ్యూనిస్టు యోధులు తీరని వారు తెలిపారు అమరవీరుల యొక్క స్ఫూర్తితో ప్రతి కార్యకర్త తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు వర్ధంతి సభ లోతెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ జిల్లావ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి సిపిఐ కార్యవర్గ సభ్యులు తాటివెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పో టు కళావతి, ఏపూరి లతా దేవి తాటి నిర్మల సిపిఐ నాయకులు ముత్తయ్య గుగులోతు శ్రీను, సోనా, భూక్య శోభన్ బాబు, ధర్మసత్తు లక్య కృష్ణ సత్యవతి ,యాస వెంకట నర్సమ్మ ,సలీం ఖాన్ వెంకటేశ్వర్లు, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు స్థూపం వద్ద ఉన్న ఎర్రజెండాను జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పోటు కళావతి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పతాకాన్ని ఆవిష్కరించారు.

## అబాకాస్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సూపర్ జేమ్స్ స్కూల్ విద్యార్థిని...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ వైరా/ జనవరి 28 (అక్షరంన్యూస్)

కొన్నిజర్ల సూపర్ జేమ్స్ స్కూల్ కి చెందిన గండమాల ఆరాధ్య ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన అబాకస్ పోటీల్లో జూనియర్ విభాగంలో ఖమ్మం జిల్లా స్థాయిలో విజేతగా నిలిచింది. విద్యార్థిని గండమాల ఆరాధ్య ఫిబ్రవరి 2 వ తేదీ హైదరాబాద్ కూకట్ పల్లిపిఎన్ఎం స్కూల్ నందు జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు విశ్వం ఎడ్యుటెక్ సంస్థ వారు తెలిపినట్టు సూపర్ జేమ్స్ స్కూల్ ప్రిన్సిపల్ ఉమా శంకర్ అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సూపర్ జెమ్స్ స్కూల్ విద్యార్థిని గండమాల ఆరాధ్యను ప్రిన్సిపాల్ కొనతం ఉమాశంకర్ మరియు అబాకస్ ట్రైనింగ్ ఉపాధ్యాయునిలు స్రవంతి మరియమ్మ రంజాన్ బీ భూలక్ష్మి అభినందించారు.

## బిజీఎంసీలో మాంసాహార వ్యర్థాల తరలింపుకు వేలంపాట




రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 28/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాంసాహార షాపుల నుంచి వ్యర్థాలను సేకరించి తరలించేందుకు బహిరంగ వేలాన్ని నిర్వహించినట్లు కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర అన్నారు. మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలంలో రూ. 1.19 లక్షలకు ఎమ్మెస్ మెరైన్ ఫుడ్స్ అండ్ ఫీల్డ్ సంస్థ వారు దక్కించుకున్నారు. 2025 ఫిబ్రవరి నుంచి 2028 జనవరి వరకు 36 నెలల పాటు ఈ కాల పరిధి ఉండాలని వివరించారు. ఈ మేరకు ఆయా షాపుల నిర్వాహకులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఈ మంజులత, డిప్యూటీ ఈఈ జి యాదయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ జి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో వెనక్కి తగ్గకూడదు

**అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 28/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి ఎక్కడ ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగాలని, ఈ మేరకు మున్సిపాలిటీల అధికారులు కృషి చేయాలని శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ సూచించారు. దుబాయ్ పర్యటన ముగించుకొని నగరానికి వచ్చిన ఆయన మంగళవారం ఆయన నివాసంలో శంషాబాద్, మణికొండ, నార్సింగి, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఆయన కమిషనర్లకు పలు సూచనలు చేశారు. అధికారుల పాలన ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలకు కనీస మాలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు అందుబాటులో లేకపోయినా ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూడాలని అన్నారు. అవసరమైతే జఠినమైన సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి చర్యలు చేపడుతానని హామీ ఇచ్చారు. అందరూ సమన్వయంతో పనిచేసి మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర, నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్ చంద్రమోహన్ రెడ్డి, మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, శంషాబాద్ కమిషనర్ సుమన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## కౌన్సిలర్ గా ఖానాపూర్ అభివృద్ధి కోసం కృషి చేశాను అమరేందర్ రెడ్డి

**వార్డు అభివృద్ధి కోసం సొంత నిధులు కూడా కేటాయించాను.**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 28/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సాయ శక్తుల కృషి చేశానని మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి అన్నారు. ప్రజలకు అభివృద్ధిని చేరువ చేసేందుకు అన్ని విధాల చర్యలు చేపట్టానని వెల్లడించారు. మంగళవారం వార్డు ప్రజలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఐదేళ్లపాటు స్థానికంగా అభివృద్ధి చేపట్టి ప్రజలకు అభివృద్ధి ఏంటో చూపారని వారు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతరం సేవ చేయడమే తన ప్రధాన ఎజెండా అని అన్నారు. ఈ మేరకు జఠిలమైన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశానని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ఎప్పుడు ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు పాత్రను పోషిస్తూ కృషి చేస్తానని వివరించారు. రూ.25 కోట్ల అభివృద్ధికి నాంది పలికినట్లు వివరించారు. ఖానాపూర్ లో సిసి రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు, విద్యుత్ స్తంభాలు, కమ్యూనిటీ హాళ్లు, గ్రంథాలయం, స్మశాన వాటిక కాంపౌండ్ వాల్, శివాజీ గ్రౌండ్ కాంపౌండ్ వాల్, మహిళలకు ఓపెన్ జిమ్ వంటి సదుపాయాలను ప్రజలకు చేరువ చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం : కేసు నమోదు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 28/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మున్సిపల్ పరి ధిలోని లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన బేగరి పౌలవ్వ భర్త షేక్ అహ్మద్ (47) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపా రుఈ సంఘటనకు సంబంధించి ఎస్ఐ మ హేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉ న్నాయి షేక్ అహ్మద్ ఎల్లారెడ్డి లో మటన్ వ్యాపారం చేస్తూ జీవించేవాడు అతనికి గ త 5 సంవత్సరాలుగా మానసిక పరిస్థితి బాగాలేక పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తున్నాడు ఈ క్రమంలో ఈ నెల 24వ తేదీన ఉదయం11 గంటలకు ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారుఅతని కోసం చుట్టుపక్కల ఎంత వెతికిన ఆచూకీ లభిం చకపోవడంతో అతనిభార్య పౌలవ్వఫిర్యా దుమేరకుకేసునమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుపోలీసులుతెలిపారు అతడి ఆ చూకీఎవరికైనా తెలిస్తే స్థానిక పో లీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు

## త్యాగరాజ స్వామి 9వ ఆరాధనా మహోత్సవాలో సింగిల్ విండో మాజీ చైర్మన్ సంకాపూర్ రాముడు



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి28/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

కర్ణాటక వాగ్గేయకారుడు త్యాగరాజ స్వామిని స్మరించుకోవడం మనందరి విధి అని సింగిల్ విండో మాజీ చైర్మన్ సంకాపూర్ రాముడు పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అయిజ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో త్యాగరాజ స్వామి 9వ ఆరాధనా మహోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఆయన త్యాగరాజ స్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. త్యాగరాజ స్వామి కీర్తనల విశిష్టతను ప్రశంసించారు.

## చొప్పదండి పీఏసీఎస్ సొసైటీ ని సందర్శించిన ఒరిస్సా రాష్ట్ర సహకార సంఘం అధ్యక్షులు



చొప్పదండి /కరీంనగర్, జనవరి 28 (అక్షరం న్యూస్ )

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండిని మంగళవారం రోజు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సహకార సంఘాల అధ్యక్షులు,కార్యదర్శులు పాలకవర్గ సభ్యులు 35 మంది సందర్శించారు. ఎన్.ఐ.ఆర్. డీ (నేషనల్ రూరల్ డెవలప్మెంట్ ) తరఫున వారు చొప్పదండి సహకార సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి గ సంఘం గత పది సంవత్సరాల నుంచి సాధించిన అభివృద్ధిని వారికి వివరించారు. సొసైటీ పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలలో 100 శాతము వసూలు చేస్తున్నామని తెలిపారు. దీనికి గాను జిల్లా సహకార బ్యాంక్ నుండి 50,000/- ప్రోత్సాహకం కూడా అందుకుంటున్నామని తెలిపారు.సొసైటీ ద్వారా రైతులకు సిబ్బంది ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించామని చెప్పారు.అలాగే సొసైటీ ద్వారా రైతులకు ఎరువులు పురుగు మందులు తక్కువ ధరకే ఇస్తున్నామని, సభ్యులకు 10 శాతము డివిడెండ్ ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఈఓ కళ్లెం తిరుపతి రెడ్డి, సీటీఐ ఫ్యాకల్టీ విజయ్ శంకర్ పాల్గొన్నారు

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఖేల్ ఉస్తావ్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభం




చొప్పదండి /కరీంనగర్,జనవరి 28 (అక్షరం న్యూస్ )

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చొప్పదండి నగర శాఖ ఆధ్వర్యంలో ఖేలో క్రీడోత్సవాలు కార్యక్రమనికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రాంత సంఘటన కార్యదర్శి తోట లవన్ కుమార్, విభాగ్ కన్వీనర్ అజయ్,జిల్లా కన్వీనర్ పూసల విష్ణు, నగర కార్యదర్శి భీమనతిని వరుణ్,స్పోర్ట్స్ కన్వీనర్ పిట్టల శ్రీనివాస్ లు పాల్గొని క్రీడలను ప్రారంభించారు.బిఈ సందర్భంగా ఏబీవీపీ ప్రాంత సంఘటన మంత్రి తోట లవన్ కుమార్ మాట్లాడుతూ స్వామి వివేకానంద,సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగానే మంగళవారం రోజు చొప్పదండి లో ఈ పోటీలు జరుగుతున్నాయన్నారు.ఈ అభియాన్ యొక్క ముఖ్య ఉద్దేశం యువకులను మానసికంగా, శారీరకంగా దృఢపరచడం అన్నారు. అందుకే విద్యార్థులను మైదానాలకు మరల్చుతున్నామన్నారు. ప్రస్తుత సమాజంలో యువకులు,విద్యార్థులు ముత్తు,మాదకద్రవ్యాలు, మొబైల్ ఫోన్స్ కి అలవాటు పడి గ్రౌండ్లకి దూరమయ్యారని,ఒంటరితనానికి అలవాటు పడుతూ విద్యార్థులు సమాజం లో కలివిడిగా ఉండలేక చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భాలెన్నో ఉన్నాయన్నారు.కాబట్టి వివేకానంద,సుభాష్ చంద్ర బోస్ లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు శరీరక దృఢత్వంతోనే మానసిక దృఢత్వం లభిస్తుందని,అలాగే విద్యార్థి స్పోర్ట్స్ మెన్ స్పిరిట్ తో జీవితంలో గెలుపోటములు సహజమని కష్టపడితే ఫలితం తప్పక లభిస్తుందని ఇలా ప్రతి ఆట మనకు స్ఫూర్తి నిస్తుందని కావున ప్రతి విద్యార్థి పాల్గొని ఈ ఖేలో భారత్ అభియాన్ ని విజయవంతం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.ఎఫ్డీ కన్వీనర్ రాజు,నాయకులు అజయ్, వెంకటేష్,కుమార్, చింటూ, సిద్ధార్థ , ప్రశాంత్ , నిఖిల్ , సంజయ్,మహేష్ , శ్రీహరి, స్వతివిక్, తదితరులు పాల్గొన్నారుబి

## క్లారిటీ లేని గ్రామసభలు, అయోమయ స్థితిలో ప్రజలు....



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం / జనవరి 28/ అక్షరం న్యూస్:- కాంగ్రెస్ పార్టీ నిరుపేద ప్రజల కలలను సహకారం చేసే క్రమంలో మండల వ్యాప్తంగా నిర్వహించిన గ్రామ సభలలో అధికార పార్టీ కి కించత్ ఎదురుదెబ్బే తగిలిందని సాక్షాత్తుపార్టీ నాయకులే అంగీకరించక తప్పలేదని పార్టీ అభిమానులు పెదవి విరుస్తున్నారు. దీనికి కారణం లేకపోలేదని మండల ప్రజలు బాహాటంగానే చేర్చేంచుకుంటున్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పరిపాలించిన 10 సంవత్సరములలో విఫలమైన పేద ప్రజలకు సంబంధించినటువంటి అనేక సంక్షేమ పథకాలు రేషన్ కార్డు, అర్హులైన వారికి పెన్షన్, గూడు లేని పేదలకు పక్కా గృహాలు ఇటువంటి విషయాలలో విఫలమైంది కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం కట్ట పెట్టామని నూతన ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి కొంతమేరకు ఇచ్చిన హామీలు నెరవేర్చుటంలో సఫలం అయినా ముఖ్య విషయాలలో విఫలం చెందుతున్నారని స్థానిక ప్రజలు ఆందోళనలో ఉన్నారు. దమ్మపేట పంచాయతీ పరిధిలోనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల సంబంధించి వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చినా ఇటీవల జరిగిన గ్రామసభలలో అర్హులైనటువంటి నిరుపేదలకు లబ్ధి చేకూరలేదని, అనర్హులను స్థానిక అధికారులు, పార్టీ నాయకులు అందలమెక్కించారని పుకార్లు షికార్లు కొడుతున్నాయి. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు గాని, సంబంధిత అధికారులు కానీ సరియైన పద్ధతిలో సర్వే నిర్వహించి, అర్హులైన లబ్ధిదారులను గమనించి ఎంపిక చేస్తే బాగుంటుందని లేనిపక్షంలో త్వరలో జరగబోవు స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుగాలులు వీచే అవకాశం ఉందని ప్రజలు చెప్పుకుంటున్నారు. దీనికి ప్రత్యక్ష సాక్ష్యమే ఇటీవల గ్రామ సభలలో స్థానిక ప్రజలకు, సంబంధిత అధికారులకు జరిగిన వాగ్ వివాదమే సాక్ష్యం అని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## హన్మకొండ లో దారుణం ప్రేమికుని పై ప్రేయసి తండ్రి హత్య యత్నం

వరంగల్ క్రైమ్ /హన్మకొండ /గోపాల్ పుర్ /అక్షరం న్యూస్ :హనుమకొండ గోపాల్పూర్ లో దారుణం చోటుచేసుకుంది భరత్ అనే యువకుడు గొంతు కోసిన బాలిక తండ్రి. ఇంట్లో ఎవరు లేని సమయంలో యువకుడు తన కూతురు సహస్ర రెడ్డి అనే యువతి ఉండడంతో కోపంతో రగిలిన తండ్రి కత్తితో భరత్ గొంతు కోయడంతో మనస్థాపానికి గురైన యువతి ఆత్మహత్య పాల్పడ్డది. భరత్ పై అమ్మాయి తండ్రి దాడి చేయగా గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు.

సంఘటన స్థలానికి చేరుకున్న కాకతీయ యూనివర్సిటీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.యువకుడ్ని చికిత్స నిమిత్తం మాక్స్ కేర్ ఆస్పత్రికి తరలించిన పోలీసు అధికారులు.

## అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం మాది .దేవాదయ, అటవీ శాఖ మంత్రి :కొండ సురేఖ



వరంగల్ జిల్లా /తూర్పు నియోజకవర్గం / జనవరి 28 /అక్షరం న్యూస్ : వరంగల్ తూర్పు నియోజకవర్గం లొని 12 వ డివిజన్ తుమ్మలకుంట కాలనీ లో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి సి రోడ్లు డ్రైన్ పనులకు, 21 వ డివిజన్ టెలికాం కాలనీలో రూ.30 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం , 24 వ డివిజన్ మట్టెవాడ కాలనీ రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి సి రోడ్లు డ్రైన్ పనులకు, 32 వ డివిజన్ కరీమాబాద్ కాలనీ లో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి సి రోడ్లు డ్రైన్ పనులకు, మరియు 41 వ డివిజన్ ఖమ్మం రోడ్డు లో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి సి రోడ్లు డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కొండా సురేఖ. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధా రాణి, కార్పొరేటర్లు బస్వరాజు శిరీష, కవిత మాజీ కార్పొరేటర్ కతేరాశాల. వేణు , జిల్లా నాయకులు, మబ్బు. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలి

- **బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలి.**
- **బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్.**



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం /జనవరి 28/ అక్షరం న్యూస్ - తెలంగాణ కోసం అలుపెరగని పోరాటం చేసిన ప్రజయుద్ధ నౌక గద్దర్ పై వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ వెంటనే వెనక్కి తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. బీజేపీ భావజాలం ఉన్న వ్యక్తులకే కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇస్తుందన్నట్లుగా బండి సంజయ్ వ్యాఖ్యలు వున్నాయని ఇది రాష్ట్రపతిని, ప్రధానమంత్రిని అవమానించడమే అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ భావజాలం ఉన్న వారికే పద్మ అవార్డులు ఇవ్వాలని రాజ్యాంగంలో వుందా అని నిలదీశారు. రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధంగా వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ ను కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.నిష్పక్షపాతంగా ఇవ్వాల్సిన అవార్డులు సంజయ్ వ్యాఖ్యల వల్ల మోదీ ప్రభుత్వాన్ని దిగ్గజార్చినట్లుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కోసం ప్రతీఒక్కరినీ కదిలించిన వ్యక్తి గద్దర్ అని, తెలంగాణ ఉద్యమంలో బండి పాత్ర ఎంటో చెప్పాలని డిమాండ్ చేశారు.కేంద్ర మంత్రి స్థాయిని మరిచి గద్దర్ పై వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ ను కేంద్ర మంత్రి పదవి నుండి రాష్ట్రపతి తొలగించాలని మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## బ్యాంకులు సరైన భద్రతను ఏర్పాటు చేసుకోవాలి

**జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం /జనవరి 28/ అక్షరం న్యూస్ -

మంగళ వారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సమావేశమయ్యారు. ముఖ్యంగా ఇటీవల వరంగల్ మరియు బీదర్ ప్రాంతాలలో బ్యాంకులలో జరిగిన దొంగతనాలను ఉద్దేశించి, అలాంటి సంఘటనలు జిల్లాలో జరగకుండా బ్యాంకు అధికారులు తమ తమ బ్యాంకులకు సంబంధించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్యాంకుల లోపల మరియు వెలుపల అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.బ్యాంకులలో ఉండే సెక్యూరిటీ అలారం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఏ టి ఎం లలో నగదును లోడ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, అక్కడ సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు.


సామాజిక బాధ్యతలో భాగంగా సైబర్ క్రైమ్స్ పై బ్యాంకుల తరఫునుండి కూడా జిల్లా ప్రజలకు నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఇందులో భాగంగా కరపత్రాలను,పోస్టర్లను తయారుచేసి ముఖ్యమైన ప్రదేశాల్లో అతికించాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడి నగదును కోల్పోయిన బాధితులకు నేరగాళ్ల అకౌంట్లలో ఫ్రీజ్ చేయబడిన నగదును త్వరితగతిన వారికి అందేలా పోలీస్ శాఖతో సమన్వయం పాటిస్తూ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ప్రభుత్వ ఇన్సూరెన్స్ స్కీములకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించి వారు జీవిత బీమాలు చేసుకునే విధంగా ప్రచారం చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ సింగ్ ఐపిఎస్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్ మరియు జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## వాడు నా ఫ్రెండ్ : అనిల్ రావిపూడి



టాలీవుడ్‌లో సక్సెస్ ఫుల్ దర్శకుడిగా దూసుకుపోతున్నాడు అనిల్ రావిపూడి. ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాల హవా నడుస్తున్న విషయం తెలిసిందే.. కానీ ఈ యంగ్ డైరెక్టర్ మాత్రం ఆ సినిమాల జోలికి పోకుండా తాను నమ్ముకున్న కథతో లోకల్ గానే ఓ రేంజ్ లో హిట్స్ అందుకుంటున్నాడు. ఇక రీసెంట్ గా విక్టరీ వెంకటేష్ తో సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు అనిల్. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ ఈ సినిమా కోసం థియేటర్స్ దగ్గర క్యూ కడుతున్నారు. ఇప్పటికీ ఈ సినిమా హౌస్ ఫుల్ బోర్డ్స్ తో కలలకాలాడుతుంది. ఇక అనిల్ అసిస్టెంట్ డైరెక్టర్ నుంచి దర్శకుడిగా మారిన తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు. పటాస్ సినిమాతో అనిల్ డైరెక్టర్ గా మారాడు. ఈ సినిమా విడుదలై ఇటీవలే 10 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ 10ఏళ్లలో అనిల్ ఫ్లాప్ అంటూ ఎరుగకుండా సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పిస్తున్నాడు. పటాస్, సుప్రీమ్., రాజా ది గ్రేట్,సరిలేరు నీకెవ్వరు, ఎఫ్ 2, ఎఫ్ 3, భగవంత్ కేసరి, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలతో భారీ హిట్స్ అందుకొని దూసుకుపోతున్నాడు. ఇదిలా ఉంటే అనిల్ గతంలో ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఆ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ కమెడియన్ సప్తగిరి తనకు బెస్ట్ ఫ్రెండ్ అని చెప్పారు. అంత బెస్ట్ ఫ్రెండ్ కు తన సినిమాలో ఎందుకు ఛాన్స్ ఇవ్వలేదో కూడా చెప్పారు అనిల్. సప్తగిరి ఫోన్ చేసి తన సినిమాలో ఒక్క సీన్ రెండు సీన్స్ అయితే నేను చేయను అని అంటాడు. సరే రా ఫుల్ లెన్త్ క్యారెక్టర్ నీకు తగ్గది దొరికితే చేద్దాం లే అని నేను అన్నాను. కానీ ఇప్పటి వరకు అది కుదరలేదు. అదే వాడు ఒకటి రెండు సీన్స్ అయినా పర్లేదు అంటే.. వాడికి కోసం ఓ మంచి కామెడీ సీన్స్ చేసేవాడిని అని సరదాగా చెప్పుకొచ్చారు అనిల్. అలాగే సప్తగిరి నేను చాలా క్లోజ్ ఫ్రెండ్స్ అసిస్టెంట్ డైరెక్టర్స్ గా ఉన్నప్పటి నుంచి మేము మంచి ఫ్రెండ్స్ అని అనిల్ తెలిపారు.

## తొలిసారి సీనియర్ హీరో మాళవిక..



సోషల్ మీడియాలో ఎప్పటికపుడు కొత్త కొత్తగా ట్రెండీ లుక్‌లో మెరిసిపోతూ అభిమానులు, ఫాలోవర్లకు నిద్రపట్టకుండా చేస్తుంది మలబారు సోయగం మాళవిక మోహనన్. ఈ బ్యూటీ ప్రస్తుతం గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్‌తో కలిసి రాజాసాబ్ సినిమాలో నటిస్తుందని తెలిసిందే. తొలిసారి తెలుగులో నటిస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. తాజాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ బ్యూటీ కెరీర్‌లో తొలిసారి ఓ సీనియర్ హీరోతో రొమాన్స్ చేసేందుకు రెడీ అయింది. మాళవిక మోహనన్ మాలీవుడ్ స్టార్ యాక్టర్ మోహన్‌లాల్ హృదయపూర్వంలో హీరోయిన్‌గా ఫైనల్ అయిందని ఇండస్ట్రీ సర్కిల్ సమాచారం. మాళవిక మోహనన్ ఓ సీనియర్ హీరోతో రొమాన్స్ చేయడం ఇదే తొలిసారి కావడంతో సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఫ్యామిలీ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని సత్యన్ అంథిక్కడ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీలో సంగీత, సిద్దిఖీ, సంగీత్ ప్రతాప్, నిషాన్, లలు అలెక్స్, జనార్ధనన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 10 నుంచి సెట్స్‌పైకి వెళ్లనుంది.

# చిత్రోదయం

# పాత్ర కోసం ఏదైనా చేస్తావా.?

### చేదు అనుభవం గురించి నోరువిప్పిన నటి

క్యాస్టింగ్ కౌచ్ పై మరో హీరోయిన్ గళం విప్పింది. దక్షిణాది సినిమా పరిశ్రమలో ఒక డైరెక్టర్ తనను కమిట్మెంట్ అడిగాడంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. ఆమిర్ ఖాన్ బ్లాక్ బస్టర్ మూవీ 'దంగల్'లో అమిర్ కూతురి పాత్రలో నటించిన ఫాతిమా సనా షేక్ ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో తన కాస్టింగ్ కౌచ్ అనుభవం గురించి మాట్లాడింది 'దంగల్' చిత్రంలో నటించి ఓవర్ నైట్ క్రేజ్ తెచ్చుకుంది నటి ఫాతిమా సనా షేక్. అయితే చాలామందికి తెలియని ఈ విషయం ఏమిటంటే ఈ అందాల తార ఒక తెలుగు సినిమాలోనూ నటించింది. ' సౌత్ ఇండియన్ సినిమాల్లో నటిస్తే బాలీవుడ్‌లో మంచి ఆఫర్లు వస్తాయి. అదే కారణంతో కొన్ని సౌత్ ఇండియన్ సినిమాల్లో నటించాలని నిర్ణయించుకున్నాను. కానీ అక్కడ నాకు చేదు అనుభవం ఎదురైంది. హైదరాబాద్‌లో సినిమా ఆడిషన్ ఉంటుందని, ప్రొఫైల్ పంపమని నా స్నేహితుడు చెప్పాడు. అలాగని నా ఫోటోలు పంపితే.. నాకు ఫోన్ చేసిన వ్యక్తి 'ఈ పాత్ర కోసం ఏం చేయడానికైనా సిద్ధమేనా?' అని అడిగాడు.



అతని ఉద్దేశం నాకు అర్థమైంది. కానీ, అర్థం కానట్టు, 'ఈ పాత్ర కోసం చాలా కష్టపడ్డాను. పాత్రకు కావాల్సినంత పని చేస్తాను' అని అన్నాను. కానీ అతను పదేపదే అడుగుతూనే ఉన్నాడు 'ఏదైనా చేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారా'? నేను కూడా అతని ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోలేని విధంగా సమాధానమిస్తున్నాను. కానీ చివరికి అతను చిరాకుపడి ఫోన్ కట్ చేసాడు' అని ఫాతిమా తనకు ఎదురైన చేదు అనుభవాన్ని పంచుకుంది. హైదరాబాద్‌లో ఓ నిర్మాతను కలిసిన సమయంలో ' ఇక్కడ నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి చాలా ఓపెన్‌గా మాట్లాడుతారు. మీకు తెలుసా.. ఇక్కడ మీరు కొందరిని కలవాల్సి ఉంటుంది అనేవాళ్లు. ఆ విషయం నేరుగా చెప్పేవాళ్లు కాదు. ఎలా చెప్పినా వారి ఉద్దేశమైతే అదే అని తెలిసిపోయేది' అని ఫాతిమా తెలిపింది. దీంతో ప్రస్తుతం ఈ నటి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# క్రీడోదయం

# వరల్డ్ రికార్డ్‌పై కన్నేసిన అర్ష్‌దీప్ సింగ్!

టీమిండియా యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను వరల్డ్ రికార్డ్ ఊరిస్తోంది. సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో టీమిండియా ప్రధాన పేసర్‌గా సత్తా చాటుతున్న అర్ష్‌దీప్ సింగ్.. మంగళవారం జరిగే మూడో టీ20లో రెండు వికెట్లు తీస్తే అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. అంతర్జాతీయ టీ20ల్లో భారత్ తరఫున 100 వికెట్ల మైలురాయి అందుకున్న తొలి భారత బౌలర్‌గా నిలవనున్నాడు. అంతేకాకుండా అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన తొలి పేసర్‌గా చరిత్రకెక్కనున్నాడు. ఈ క్రమంలో అతను పాకిస్థాన్ పేసర్ హ్యారీస్ రౌఫ్ రికార్డ్‌ను అధిగమించనున్నాడు. రాజ్‌కోట్ వేదికగా జరిగే మూడో టీ20.. అర్ష్‌దీప్ సింగ్‌కు కెరీర్‌లో 62వ మ్యాచ్. ఇప్పటి వరకు అతను 62 టీ20ల్లో 98 వికెట్లు పడగొట్టాడు. గత రెండేళ్లుగా అర్ష్‌దీప్ సింగ్ నిలకడగా రాణిస్తున్నాడు. హ్యారీస్ రౌఫ్ 72 మ్యాచ్‌ల్లో 100 వికెట్ల మైలురాయి అందుకున్నాడు. టీ20 ప్రపంచకప్ 2024లో కెనడాతో జరిగిన మ్యాచ్‌లో హ్యారీస్ రౌఫ్ ఈ ఫీట్ సాధించాడు. ఈ జాబితాలో అఫ్గానిస్థాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ టాప్‌లో కొనసాగుతున్నాడు. అతను 53 మ్యాచ్‌ల్లోనే 100 వికెట్ల మైలురాయి అందుకున్నాడు. 2021లోనే పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లోనే అతను ఈ ఫీట్ సాధించాడు. సందీప్ లామిచ్చనే 54 మ్యాచ్‌ల్లో ఈ ఫీట్ సాధించాడు. గతేడాది బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో ఈ ఘనతను అందుకున్నాడు. వానిందు హసరంగా 63 మ్యాచ్‌ల్లో 100 వికెట్లు పడగొట్టగా.. హ్యారీస్ రౌఫ్(72 మ్యాచ్‌ల్లో), ఎహసన్ ఖాన్(71 మ్యాచ్‌ల్లో) ఈ ఫీట్ సాధించారు. అర్ష్‌దీప్ సింగ్.. ఐసీసీ టీ20 క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ 2024గా ఎంపికయ్యాడు. టీ20 ప్రపంచకప్ 2024లో పవర్ ప్లేలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కూడా అర్ష్‌దీప్ సింగ్ నిలిచాడు.

# గేమ్ ఛేంజర్స్ జట్టు కెప్టెన్‌గా డివిలియర్స్

### నాలుగు సంవత్సరాల తర్వాత మళ్లీ క్రికెట్‌లోకి అడుగు

దక్షిణాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ దాదాపు నాలుగు సంవత్సరాల తర్వాత మళ్లీ క్రికెట్ బరిలో అడుగు పెట్టబోతున్నారు. అన్ని ఫార్మాట్లకు గుడ్‌బై చెప్పిన 40 ఏళ్ల డివిలియర్స్, ఇప్పుడు వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ రెండో ఎడిషన్‌లో గేమ్ ఛేంజర్స్ సౌతాఫ్రికా ఛాంపియన్స్ జట్టును నాయకత్వం వహించనున్నారు. 2025 జూలై 18న ఈ టోర్నమెంట్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. గత క్రికెట్ మహానుభావులను అభిమానులకు మరల చూపించే ఈ టోర్నీ, క్రికెట్ అభిమానుల కోసం నెమలిపిల్లు తెప్పించబోతోంది. 2021లో క్రికెట్‌కు వీడ్కోలు చెప్పిన డివిలియర్స్, దక్షిణాఫ్రికా క్రికెట్ చరిత్రలో ఒక అపూర్వమైన స్థానాన్ని సంపాదించారు. అసాధారణమైన బ్యాటింగ్ నైపుణ్యాలు, అద్భుతమైన ఆడపాటలతో సుమారు రెండు దశాబ్దాలుగా అభిమానులను అలరించిన డివిలియర్స్, ఇప్పుడు మళ్లీ తన మాజిక్కును ప్రదర్శించబోతున్నారు. జాక్వెస్ కాలిస్, హర్షల్ గిబ్స్, డేల్ స్టెయిన్, ఇమ్రాన్ తాహిర్ వంటి మాజీ ప్రోటియాస్ దిగ్గజాలతో కలిసి గేమ్ ఛేంజర్స్ జట్టులో ఆయన చేరడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. కెప్టెన్‌గా డివిలియర్స్ ఆడడం జట్టుకు సరికొత్త ఉత్సాహం నింపుతోంది. "వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో పాల్గొనడం మా కోసం గర్వకారణం. ఏబీ డివిలియర్స్ నాయకత్వం మా జట్టుకు ఒక పెద్ద బలంగా నిలుస్తుంది. ఆయన నైపుణ్యం, నేతృత్వం మాకు కొత్త ఎత్తులు చేరుస్తుందని విశ్వసిస్తున్నాం," అని అమన్‌దీప్



సింగ్, సౌతాఫ్రికా ఛాంపియన్స్ కో-ఓనర్ అన్నారు. డివిలియర్స్ తన అంతర్జాతీయ కెరీర్‌లో అద్భుతమైన గణాంకాలను సాధించారు. 114 టెస్టుల్లో 8,765 పరుగులు, 228 వన్డేల్లో 9,577 పరుగులు, 78 టీ20ల్లో 1,672 పరుగులు చేయడం ద్వారా ప్రపంచ క్రికెట్‌లో అత్యున్నత స్థానం సంపాదించుకున్నారు. అంతేకాకుండా, ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున చేసిన అద్భుత ప్రదర్శనల ద్వారా భారత క్రికెట్ అభిమానుల హృదయాలను గెలుచుకున్నారు. వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నమెంట్ ద్వారా అభిమానులు తమ అందమైన జ్ఞాపకాల్ని తిరిగి అనుభవించే అవకాశం పొందనున్నారు. ఏబీ డివిలియర్స్ కెప్టెన్సీలో గేమ్ ఛేంజర్స్ జట్టు టోర్నీలో అత్యంత ప్రాచుర్యం పొందే జట్లలో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది. ఏబీ మాజిక్ చూడటానికి అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. డివిలియర్స్ వంటి ఆటగాళ్ల మరచిపోలేని ఆటతీరును మళ్లీ చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. "మిస్టర్ 360" గా పేరుగాంచిన డివిలియర్స్, మళ్లీ తన మాజిక్కును ప్రదర్శించి క్రికెట్ ప్రేమికులను అలరిస్తాడని అందరూ ఆశిస్తున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609